



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 42 వెల : 4 శనివారం 25 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి

# దావోస్ పర్యటన

**హైదరాబాద్,జనవరి24:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ఆయన పర్యటన విజయవంతమైంది. దుబాయ్ మీదుగా శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ ప్రశంసి ంచారు. కాగా, దావోస్‌లో వివిధ సంస్థలతో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందాలతో సరికొత్త రికార్డు సృష్టించగా.. దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం భారీగా పెట్టుబడులు



సమీకరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. మొత్తం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు సాగగా.. గతంతో పోలిస్తే ఈసారి మూడి ంతలకు మించి ఇన్వెస్ట్‌మెంట్స్ సమీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రా మికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవ ంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రా మికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది.ప్రముఖ సంస్థల పెట్టుబడుల వివరాలివే..అమెజాన్ వెబ్ సర్వీసెస్ – రూ.60 వేల కోట్లుమేఘా ఇంజినీరింగ్ సంస్థ – రూ.15 వేల కోట్లుహెచ్‌సీఎల్ సంస్థ – రూ.10 వేల కోట్లుజేఎస్‌డబ్ల్యూ – రూ.800 కోట్లు, విప్రో – రూ.750 కోట్లురూ.500 కోట్లతో స్కైరూట్ ఏరో స్పేస్ తయారీ, పరీక్షా కేంద్రంటిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు ఒప్పందం.

## దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

### తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం

**కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి**



**కరీంనగర్,జనవరి 24:**ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా‘ అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రవ ంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థా పనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు.

### గ్రామ సభలల్లో భయపడుతున్న అధికారులు

## ఎక్కడా చూసినా నిరసన సెగలు

**: హరీశ్‌రావు**



**హైదరాబాద్,జనవరి24:** గ్రామ సభలు అంటేనే అధికారులు భయపడుతున్నారని, ఎక్కడ చూసినా ప్రజలు తిరగబడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గ్రామ సభలు రణసభలుగా మారాయ ంటేనే.. కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్యూర్‌కు నిదర్శనం అని హరీశ్‌రావు చెప్పారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రావ ంసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం బాధాకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ములుగు జిల్లా బుట్టాయిగూడెంలో కుమ్మరి నాగయ్య అనే దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటం మనస్సు కలిచివేసింది. గ్రామ సభల్లో జరుగుతున్న ఇలాంటి వరుస ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన ఆ రైతన్న దుస్థితికి ప్రభుత్వమే కారణం అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితాను విడుదల చేయడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది.

### తెలంగాణ డీఎంఈగా డాక్టర్ ఎ.నరేంద్రకుమార్

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి 24:** తెలంగాణ వైద్య విద్యా సంచాలకుడిగా (డీఎంఈ)గా డాక్టర్ ఎ.నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. 2014 నుంచి ఇప్పటివరకు ఇంఛార్జి డీఎం ఈలే ఉండగా.. రాష్ట్రంలో తొలి రెగ్యులర్ డీఎంఈగా ఆయన బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ కార్య దర్శి క్రిస్టినా జెడ్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్, అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్య కళాశాల, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీ య వైద్య కళాశాల (వరంగల్)లో చిన్నపిల్లల



సర్జన్‌గా, వైద్య బోధకుడిగా సేవలందించిన ఆయన.. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. డీఎంఈగా నియమితులైన నరేంద్ర కుమార్‌కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసి యేషన్ అభినందనలు తెలిపింది. ఆయన సారథ్యంలో తెలంగాణ వైద్య విద్య కొత్త శిఖరాలను చేరుకు ంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరెక్ట ర్‌గా పదోన్నతిపై వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమి తులయ్యారు. ఆ తర్వాత 2024 మార్చి 14న ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరి ంచారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణలో దాదాపు 31ఏళ్ల పాటు వైద్యరంగంలో విశేష సేవలందించిన నరేంద్ర కుమార్.. పలు అరుదైన శస్త్రచికిత్సలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2022-23 ఏడాదికి గాను దక్షిణ భారత దేశంలోని అగ్రశ్రేణి వైద్యుల జాబితా (ఇండియా టుడే సర్వే)లోనూ ఆయనకు చోటు దక్కింది.

### సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం

**ఎయిర్‌పోర్టులో స్వాగతించిన దానంమల్‌రెడ్డి తదితరులు**



**హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దుబాయ్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతి ంచారు. మల్‌రెడ్డి రంగారెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు కూడా స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు కొనియాడారు.

### అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి

**: కేటీఆర్**



హైదరాబాద్, **జనవరి24:** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అమ్మాయిలకు శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. అమ్మాయిలకు సాధి ,కారత ఇవ్వండి.. ప్రపంచాన్ని మార్చండి అని కేటీఆర్ పేర్కొన్నారు. ధైర్యవంతులైన, తెలివైన అమ్మాయిలు.. మీరే భవిష్యత్.. ప్రకాశిస్తూ, కష్టపడుతూ, ప్రపంచాన్ని మారుస్తూ ఉండండి అని కేటీఆర్ సూచించారు. జాతీయ బాలికా దినో త్సవాన్ని జరుపుకుంటున్న ఈ సందర్భం గా, మీ అందరితో ఒక రహస్యాన్ని పంచు కుంటాను.. ఈ ప్రపంచంలో అత్యుత్తమ వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే.. పెద్ద కలలు కలిగిన చిన్నారులు మీరే అని కేటీఆర్ పేర్కొన్నారు.

## గత పదేళ్లలో బిఆర్‌ఎస్ చేసిందేమీ లేదు

### దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబుడులు

**మీడియా సమావేశంలో**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**

**హైదరాబాద్,జనవరి 24:** భారాస గత పదేళ్లలో రాష్ట్రాకి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మప




రిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడు తున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది‘ అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు.

### పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్

## జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 24:** భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ-2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు.

## తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

### నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం

**రైతుభరోసాకు నిధులు సమీకరణ**



**హైదరాబాద్,జనవరి 24:** రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటిం చింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకా లకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికా రులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది.

## బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జనవరి 24:** మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటా రని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశా రని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని



ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జాతీయ బాలికల దినోత్సవం

**వరంగల్:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే న్యాయ సేవా సదన్ లో బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరి అని తెలిపారు. లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం సమాజంలోని బాలికలందరూ విజ్ఞానవంతులై, చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించి, హింస నుంచి వారిని రక్షించడానికి కుటుంబం, మిత్రులు, ఉపాధ్యాయులు అంతా కృషి చేయాలని సూచించారు. బాలికలపై ఎటువంటి అత్యాచారాలు జరిగినా, వేధింపులకు గురైనా 1098, 100 మరియు 9391907362 నెంబర్లకు సమాచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు మాట్లాడుతూ " బాలికా సంరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తాయని, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని, ప్రతి నెలలో ప్రతి పాఠశాలను ఒకసారి సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సలీమా మాట్లాడుతూ "గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్మోహమాటంగా తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని లేదా న్యాయ సేవాధికార సంస్థను






సంప్రదించి సలహాలు, సూచనలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం పోస్టర్ను న్యాయమూర్తులు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సలీమా, సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ వసుధ మరియు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు తీగల.జీవన్ గౌడ్ మాతంగి.రమేష్ బాబు గారు విడుదల చేశారు. చిన్నపిల్లల అక్రమ రవాణా మరియు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన లఘు చిత్రాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, షీ టీం, భరోసా, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్స్ సుజాత, సువర్ణ, వెంకన్న, విద్యాశాఖ నుండి సుభాష్, వరంగల్ హనుమకొండ జిల్లాల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు బాలల సంరక్షణ విభాగంలో పనిచేయుచున్న వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం-2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం




**వరంగల్ :** జాతీయ బాలిక దినోత్సవం-2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 (ఈ నెల 1 నుండి 31 వరకు) ను పురస్కరించుకొని వరంగల్ బల్దియా పరిధి 41 వ డివిజన్ శంభుని పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ



సురేఖ... ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మ, డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి డబ్ల్యూ ఓ రాజమణి, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎం వి ఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా తదితరులు...

## వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సందర్శించి సిపి



**వరంగల్ :** వెస్ట్ జోన్ పరిధిలోని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది నివాసగృహాలు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ కార్యాలయము పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సీపీ అడిగితెలుసుకున్నారు.

## గ్రామ సభను సందర్శించిన సిపి



**వరంగల్ :** వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాట్లతోపాటు పోలీస్ బందోబస్త్ ను సిపి పరిశీలించారు. అనంతరం సభకు వచ్చిన గ్రామస్తులతో పోలీస్ కమిషనర్ ముచ్చటించగా ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రావు,ఎస్. ఐ చందర్, ఎం.పి.డి.ఓ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వన దేవతలు లను దర్శించుకున్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎంపీ బలరాం నాయక్



**మేడారం:** శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహి ళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావ రణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లకు గిరిజన పూజారులు, ఎండో మెంట్ అధికారులు సన్నాయి, డోలు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు.

## విస్సన్నపేట కోనేరు చెరువులో చేపలకు మృత్యువాత

### లక్షల నష్టం వాటిల్లిందంటూ పాటదారుడైన పాలగాని మాధవరావు ఆవేదన



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట గ్రామ పంచాయతీ నందు ఉన్న కోనేరు సర్వే నెంబర్ 207/6 నందు 7 ఎకరాల విస్తీర్ణం కలిగిన చేపల చెరువును గ్రామపంచాయతీ బహిరంగ వేలంలో 3 సంవత్సరాలకు పలగాని మాధవరావు అనే వ్యక్తి 7,40,000 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.లక్షల పెట్టుబడులతో చేపలను పెంచుకుంటూ వస్తున్న క్రమంలో అనుకోని పరిణామాల రీత్యా ఎక్కువ మొత్తంలో చేపలు మృత్యువాత పడటం విషాద సంఘటన జరిగిందని వాపోయారు. విషయం తెలుసుకున్న మండల పరిషత్, రెవెన్యూ,ఫిషరీస్, గ్రామపంచాయతీ శాఖల అధికారులు మృత్యువాత పడిన చేపలను పరిశీలించారు.దీనికి కారణం తెలుసుకునేందుకు ల్యాబ్ పరీక్షలు అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ చెరువుకి దగ్గరలో పాల కేంద్రం ఉందనీ ఒక వేళా దానికి ఉపయోగించే కెమికల్స్ కలిసాయామో అనుమానాలు వ్యక్తం అవటంతో ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత పంచాయతీ ఆదాయానికి గండి పడకుండా తదుపరి చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారి హరి కుమార్ తెలిపారు అనంతరంపంచాయతీ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి మాట్లాడుతూ చేపలు మధ్యలో ఇలా చేపలు ఎందుకు చనిపోతున్నాయని ఏమి జరుగుతుంది అర్థం కావడం లేదని అన్నారు,ఆరుగాలం శ్రమించి ఎంతో ఖర్చుతో కూడిన వ్యవహారం కాబట్టి పాట దారుడు అప్పు చేసి వ్యాపారం చేసుంటున్న తరుణంలో ఇలా చేపలు మృత్యు వాత పడటం బాధాకరమని,దీని వలన పంచాయతీ నిధులకు ఆటంకం కలుగుతుందని పంచాయతీలో పారిశుద్ధ్య,కార్మికులకు జీతాలు ఇలాంటివి కూడా ముడిపడి ఉంటాయని,ఇలాంటి సంఘటనలు జరగటం వల్ల పంచాయితీ సిబ్బందికి ఎలా జీతాలు ఇవ్వాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపి చెరువులపై ఆధారపడిన కుటుంబాలకు పాటదారులకు ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ వారి పై చర్యలు తీసుకోవాలి



**మంథని,జనవరి -24(న్యూస్ 9):**పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి జైపాల్ కారోబార్ చందా రాజయ్యలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎస్సీ మాల కులస్తులు ఆర్డీవో, ఎంపీడీవో లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో ప్రభుత్వ పథకాల కోసం సర్వే చేస్తున్నప్పుడు అనర్హులకు లబ్ధి చేకూరే లాగా ఫోటోలు తీశారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో లేని వాళ్లకు, సొంత బిల్డింగ్లు ఉన్నవారికి,ప్రభుత్వ ఉద్యోగులకు,మృతి చెందిన వారికి,వేరే రాష్ట్రంలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డులు ఎంపిక విషయంలో సైతం ఇదేవిధంగా అక్రమాలకు తెరలేపారని వివరించారు. వెంటనే సూరయ్య పల్లి గ్రామంలో రీ సర్వే చేపించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలాగా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులకు లబ్ధి చేకూరేలాగా వ్యవహరించిన గ్రామ కార్యదర్శి కారోబార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ల వెంకన్న ,జంజర్ల రాజు ,జంజర్ల గట్టయ్య ,ఆర్ల లింగయ్య ,జంజర్ల మల్లేష్ ,జంజర్ల వెంకన్న ,జంజర్ల చిన్న మల్లయ్య ,ఆర్ల కార్తీక్, సతీష్ ,జంజర్ల శంకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

## దేశానికి రక్షణ కవచం రాజ్యాంగం..

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -24(న్యూస్ 9):**దేశానికి రక్షణ కవచం రాజ్యాంగం అని, రాజ్యాంగంలో అందరి హక్కులు పొందపర్చబడి ఉన్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో కాటారంలో ఏర్పాటు చేయనున్న రాజ్యాంగ స్థూప కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా కాటారం ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా జక్కు రాకేష్ సౌజన్యంతో బహుజన సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు కాటారం సబ్ డివిజన్ డీఎస్పీని అనుమతి అడిగితే ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఏం ఉందనే విషయం ప్రజలకు తెలియాలనే రాహుల్‌గాంధీ కోరుకుంటూ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా పర్యటిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అనుమతి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. రాజ్యాంగం అనుగుణంగానే మంథని ఎమ్మెల్యే మంత్రిగా కొనసాగుతున్నారని, ఈ విషయంపై మంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు ప్రజాస్వామ్య వాదులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు రాజ్యాంగం గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పోతుపెద్ది కిసాన్ రెడ్డి, దాసరి రవీందర్ గౌడ్, శెంకేసి రవీందర్,జంజర్ల షేకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత,జనవరి -24 (న్యూస్ 9):**బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి...గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు



లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

బాలికలను సం రక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు .అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బొర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాలిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్వైసర్లు ప్రేమలత, పుష్పాలత, డీసీపీవో పి. కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత,ఐసిపిఎస్,సఖి బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధి ఆలయాలను సందర్శిస్తున్న ప్రియాంక చోప్రా

**హైదరాబాద్,జనవరి24:**బాలీవుడ్ స్టార్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రసిద్ధ ఆలయాలను సందర్శిస్తున్నారు. మొన్నటికి మొన్న చిలుకూరు బాలాజీ టెంపుల్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని మరో ఆలయాన్ని పీసీ సందర్శించారు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండ గడికోట మహాదేవుడి ఆలయాన్ని ప్రియాంక శుక్రవారం సందర్శించారు. హైదరాబాద్ నుంచి ఇవాళ ఉదయం కారులో బయల్దేరి దోమకొండ చేరుకున్నారు. అక్కడ గడికోటలో కొలువుదీరిన ప్రసిద్ధ మహాదేవుని ఆలయానికి వెళ్లారు. ఆలయంలోని సోమసూత్ర శివలింగానికి పీసీ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని పీసీ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. పొగమంచుకు సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ప్రస్తుతం ఈ బ్యూటీ ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట.

# మావోయిస్టు కమాండర్ అరెస్ట్.. పేలుడు సామగ్రి స్వాధీనం



**అమరావతి :** ఏపీ సరిహద్దుల్లో మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించేందుకు పోలీసులు గట్టి నిఘాను పెంచారు. పోలీసులు సాంకేతికతను ఉపయోగించుకుని మావోయిస్టుల కదలికలను పసిగడుతూ వారిపై దాడులకు దిగుతుండడంతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఇందులో భాగంగా అల్లూరు జిల్లా పోలీసులు మావోయిస్టు దళానికి చెందిన కీలక కమాండర్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మీడియాకు వివరించారు. సుకుమా జిల్లా చింతూరు డివిజన్‌కు చెందిన దళ కమాండర్ సొమడ అలియస్ ముఖేశ్‌ను కల్లెరు ప్రాంతంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. సుకుమా జిల్లా గోంపాడుకు చెందిన సొమడ 2014లో మావోయిస్టు పార్టీలో కోవర్టుగా చేరారని వివరించారు. అనంతరం దళ కమాండర్‌గా ఎదిగాడని తెలిపారు. అతడిపై 13 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్ ఐలయ్యకు నిరసన సెగ.. అర్హులైన వారి పేర్లను ఇప్పుడే ప్రకటించాలని సవాల్



**యాదాద్రి భువనగిరి :** రాష్ట్రంలో గ్రామసభలు వార్డు సభలు తీవ్ర గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల అలసత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యక ప్రజల నుంచి నిరసన సెగ ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే.. ఆత్మకూరు(ఎం)లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగాబీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై గ్రామస్తులు నిలదీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జాబితాలో ఉన్న పేర్లు చదవడం కాదు.. అర్హులైన వారి పేర్లను ఇప్పుడే ఇక్కడే గ్రామ సభలో ప్రకటించాలని నిలదీశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులకు సర్దిచెప్పారు.

# చాయ్ వాలా వల్లే ఆ రైలు ప్రమాదం : మహారాష్ట్ర డిప్యూటీ సీఎం



**ముంబై :** మహారాష్ట్రలోని జల్‌గావ్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో13 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ప్రమాద ఘటనపై నిన్న మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ సవార్ స్పందించారు. చాయ్ వాలా పుకార్ల వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. అగ్నిప్రమాదం సంభవించినట్లు ఆ చాయ్ వాలా ప్రయాణికులకు అవాస్తవం చెప్పడంతో, భయంతో అలారం చైన్ లాగి బయటకు దూకేశారని తెలిపారు. ఇంతలో అదే ట్రాక్ పైన బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్తున్న కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రైలు దూసుకొచ్చింది. ట్రాక్‌పైన ఉన్న ప్రయాణికులను ఈ రైలు ఢీకొట్టడంతో పెను ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడికక్కడే 13 మంది మృత్యువాత పడ్డారు. ఛిద్రమైన మృతదేహాలు, తెగిపడిన అవయవాలతో ఘటనాస్థలి భీతావహంగా మారిన సంగతి తెలిసిందే.

# అమానవీయం అప్పు చెల్లించలేదని మహిళను తీవ్రంగా కొట్టి గుండు గీసి..!




**త్రిపుర :** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఓ మహిళపట్ల అమానవీయంగా వ్యవహరించారు. ఇంట్లో వంట చేసుకుంటున్న మహిళను బయటికి ఈడ్చుకొచ్చి మూకుమ్మడి దాడి చేశారు. అంతటితో ఆగక మరో అనాగరిక చర్యకు పాల్పడ్డారు. బలవంతంగా గుండు గీశారు. త్రిపుర రాష్ట్రం సెపహిజాలా జిల్లాలోని విశాల్‌గఢ్ లోగల లాల్‌సింగ్‌మురా ఏరియాలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. లాల్‌సింగ్‌మురా ఏరియాకు చెందిన ఓ మహిళ స్వయం సహాయక సంఘం నుంచి కొంత డబ్బును అప్పుగా తీసుకుంది. ఆ డబ్బును కుటుంబ అవస రాలకు వినియోగించింది. ఆ తర్వాత కొన్నాళ్లకు ఆమె భర్త ఉద్యోగం పోయింది. దాంతో ఆ డబ్బును తిరిగి చెల్లించలేకపోయారు. దాంతో గ్రూపులోని మిగతా సభ్యులంతా ఆమెను డబ్బు తిరిగిచెల్లించాలని ఒత్తిడి చేశారు. కానీ ఆమె ప్రస్తుతం తాను చెల్లించే పరిస్థితిలో లేనని చెప్పింది. ఈ క్రమంలో గురువారం ఉదయం స్వయం సహాయక సంఘంలోని మిగతా మహి ళలంతా కలిసి అప్పు తీసుకున్న మహిళ ఇంటికి వెళ్లారు. కిచెన్‌లో వంట చేస్తున్న ఆమెను బయ టికి ఈడ్చుకొచ్చారు. దుర్భాషలాడుతూ తీవ్రంగా కొట్టారు. అంతటితో ఆగకుండా ఇంటి ముం దు కూర్చోబెట్టి ఆమెకు బలవంతంగా గుండుగీశారు. అప్పటికే స్థానికుల ద్వారా విషయం తెలు సుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బాధితురాలిని విడిపించి పోలీస్‌స్టేషన్‌కు తీసు కొచ్చారు. ఘటనపై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలి పారు. దాడి విషయం తెలియగానే బాధితురాలిని వారి బారి నుంచి రక్షించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చామని, ఆమె నుంచి వివరాలు సేకరించి సుమోటోగా కేసు నమోదు చేశామని తెలిపారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. ఐదుగురు దుర్మరణం..!



**ముంబై :** మహారాష్ట్రలోని భండారా జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. నాగపూర్‌కు సమీపంలో ఉన్న ఓ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. పేలుడు సమయంలో ఫ్యాక్టరీలో 12 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో ఐదుగురు మృతి చెందినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇద్దరిని రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదాన్ని భండారా జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే ధృవీకరించారు. ఈ భారీ పేలుడు శబ్దాలు ఐదు కిలోమీటర్ల వరకు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. పేలుడు సంభవించిన సమయంలో పెద్ద ఎత్తున పొగ ఎగిసిపడింది. ఈ దృశ్యాలను దూరాన ఉన్న కొందరు తమ కెమెరాల్లో బంధించారు.

# తాటిబెల్లంలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు.. రోజూ తినాల్సిందే..!

**హైదరాబాద్ :** మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది. రక్తహీనతకు ఔషధం..తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో



మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లంను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవ చ్చు. ఎ ముకల ఆరోగ్యానికి..తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటిబెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సమస్యలకు..తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్ధకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్‌ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ తాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక బరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కన్నీళ్లు, వేడుకోళ్లు, ఆగ్రహ జ్వాలలు చివరి రోజు రణరంగంగా మారిన గ్రామ సభలు

**కమలాపూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడతున్న గ్రామ సభలు, వార్డు సభలురణరంగంగా మారుతున్నాయి. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిజనమై అర్హుల ఆవేదనలు, ఆక్రోశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా వంటి పథకాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, తాము చెప్పినట్లు వినే వారికే కట్టబెడుతండటంతో ఆగ్రహించిన ప్రజలు అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులపై రాష్ట్ర వ్యాప్తంగా తిరగబడుతున్నారు. శుక్రవారం చివరి రోజు ప్రారంభమైన గ్రామ సభలు తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగుతున్నాయి. కమలాపూర్ గ్రామసభలో పాల్గొన్న హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ మూకలు టమాటాలతో దాడికి పాల్పడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య జరిగిన మాటల యుద్ధం కొనసాగింది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ సభలో తాజా మాజీ సర్పంచ్ నాగరాజు బిల్లులు రావడం లేదని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నిర్మల్ జిల్లాలోని తానూరు మండల కేంద్రంలో గ్రామసభ ప్రారంభమైన కొద్దిసేపటికే రసాభాసగా మారింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అనర్హులను ఎంపిక చేశారు
అంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట గ్రామసభలో లిస్టులో పేర్లు లేవని అధికారులను నిలదీశారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లోని మానోపాడు మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. యాదాద్రి భువనగిరి మోట కొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాబితాలో తన పేరు రాలేదని ఓ మహిళ కన్నీరు



పెట్టుకుంది. మాకు సంబంధం లేదని అధికారులు చేతులు దులుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం నడుకుడా గ్రామంలో అధికారులతో గ్రామ సభలో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. మొత్తంగా తీవ్ర నిరసనల నడుమ గ్రామ సభలు కొనసాగుతున్నాయి.

# మీర్‌పేట హత్య కేసులో కీలక ఆధారాలు లభ్యం..?



**హైదరాబాద్:** మీర్‌పేట హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల దర్యాప్తులో పలు కీలక ఆధారాలు లభించాయి. శరీర అవయవాలు కాల్చిన ఆనవాళ్లను పోలీసులు సేకరించారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాల్చిన ఆనవాళ్లలో డీఎన్ఏ సేకరించారు, దొరికిన డీఎన్ఏతో పాటు పిల్లల డీఎన్ఏతో పోలీసులు టెస్ట్ చేయనున్నారు. 2018లో ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన నరబలి కేసులో బ్లూరేస్ లైటింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో గోడ రంధ్రాలు, ఫ్లోరింగ్ టైల్స్ మధ్యలో ఉన్న శుభ్రం చేసిన తరువాత కూడా మిగిలిపోయిన రక్తనమూనాలను సేకరించి ఆధారాలను రాబట్టిన విషయం తెలిసిందే. అదే పరిజ్ఞానాన్ని ప్రస్తుతం ఈ కేసులో కూడా పోలీసులు ఉపయెాగించారు. కాగా, గురుమూర్తే తన భార్యను హత్యచేసినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. గురుమూర్తిని ఇంటిని తీసుకెళ్లి మరోసారి తనిఖీ చేశారు. ఇంట్లో రక్తపు ఆనవాళ్లు, వెంట్రుకలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిని ఫోరెన్సిక్ విభాగానికి అప్పగించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నారు. అనంతరం రిమాండ్‌కు తీసుకొని మరోసారి ప్రశ్నిం చనున్నారు. జిల్లెలగూడలోని వెంకటేశ్వరనగర్‌లో నివాసముండే గురుమూర్తి, వెంకట మాధవి దంపతుల మధ్య సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లాలనే విషయంలో గొడవ జరిగినట్లు తెలిసింది. 14వ తేదీ తమ ఇద్దరు పిల్లలను గురుమూర్తి తన బంధువుల ఇంట్లో దింపి రాగా, 15వ తేదీన ఇద్దరి మధ్య గొడవ జరగడంతో గురుమూర్తి మాధవిని కొట్టి చంపినట్లు వెల్లడైంది. అదేరోజు కనుము పండుగ కావడంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా కోసి ఆధారాలు లేకుండా చేయాలని ప్లాన్ చేశాడు. ఆ ఇంట్లో ఉన్న మిగతా కిరాయిదారులు కూడా పండుగకు ఊరెళ్లడంతో ఆ ఇంటి ఆవరణలో ఎవరు కూడా లేరు. దీంతో పక్కింట్లో ఉన్న వారు ఎవరు కూడా తమపై దృష్టి సారించేందుకు అవకాశముండదని, ఏదైనా వాసన వచ్చినా పండుగ రోజు కాబట్టి ఏదో చేసుకుంటున్నారనే ధోరణి ఉంటుందని భావించాడు. హత్య చేసిన తరువాత ఆమె శరీర భాగాలను ముక్కలుగా కోసి, వాటిని హీటర్‌లో మరుగ పెట్టి, ఆ తరువాత బయటపడ్డ బొక్కలను కుక్కర్‌లో ఉడికించి, దీనికి పెద్ద స్టౌవ్‌ను వాడాడు. ఆ తరువాత వాటిని మిక్సీలో వేసి పొడి చేసి, వాటన్నింటిని టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేసినట్లు నిందితుడు వెల్లడించడంతో అన్ని విషయాలను పోలీసులు పరిశీలి ంచారు .హీటర్, కుక్కర్, టాయిలెట్, మాంసం కొట్టే చెక్క మొద్దు, గోడలపై ఉండే రక్తపు మరకలు, అక్కడ లభించిన వెంట్రుకుల, గాజులు ఇలా చిన్న చిన్న వస్తువులను ఫోరెన్సిక్ విభాగం సేకరించింది. ఆధారాలు బయట పడకుండా ఉండేలా ఇల్లు, బాతురూమ్, గోడలను శుభ్రం చేసినా క్లూస్ టీమ్‌తో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో అక్కడ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. అయితే సేకరించిన ఆధారాలను విశ్లేషించి పోలీసులు ఈ హత్య విషయంలో ఒక నిర్ధారణకు రానున్నారు. సీసీ కెమెరాలు కీలకం! భార్యను హత్య చేసి ఆధారాలు లేకుండా చేసిన తరువాతే గురుమూర్తి తన అత్త మామలకు ఫోన్ చేశాడు. ఆ తరువాత 18వ తేదీన వారితో కలిసి వెళ్లి మీర్‌పేట్ పోలీసులకు మిస్సింగ్‌పై ఫిర్యాదు చేశాడు. గురుమూర్తిపై అనుమానంతో పోలీసులు సీసీ కెమెరాలను తనిఖీ చేయగా.. 14వ తేదీన మాధవి ఇంట్లోకి వెళ్లినట్లు ఉన్నది.. ఆ తరువాత ఆమె బయటకు వచ్చిన ఆనవాళ్లు లేకపోవడంతో పక్కా ప్లాన్‌తో హత్య చేశాడని పోలీసులు భావిస్తున్నారు. దాంతో పాటు సీసీ కెమెరాలలో గురుమూర్తి ఏదో సంచిలో తీసికెళ్లిన ఆనవాళ్లు కూడా లభించాయి. బీఎన్ఎస్ చట్టంలో ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన సాక్ష్యాలు కూడా చెల్లుతాయి. దీంతో క్లూస్ టీమ్ ఇచ్చే సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల ఫుటేజీలు ఇప్పుడు పోలీసులకు కీలకంగా మారనున్నాయి. ఇదిలా ఉండగా పోలీసులు ఈ ఘటనపై ఎవరూ స్పందించడంలేదు. గురుమూర్తి చెబుతున్న మాటలు ఎంత వరకు నిజమనేది కూడా అనుమానిస్తున్నారు. మరో పక్క గురుమూర్తికి మరో మహిళతో సంబంధాలున్నాయనే అనుమానాలు రావడంతో,
మాధవిని వదిలి ంచేందుకు పక్కా ప్లాన్‌తో సంక్రాంతికి అందరిని పంపించేసి హతమార్చాడా? అనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై ఒకటి రెండురోజుల్లో పూర్తి స్పష్టత ఇస్తామని పోలీ సులు పేర్కొంటున్నారు. మాధవి హ్యత మిస్టరీని పోలీసులు ఎలా ఛేదిస్తారన్నది సందిగ్ధంగా మారింది. పోలీసులు మాత్రం ఇప్పటికీ హత్య జరిగినట్లు ఎక్కడా చెప్పడం లేదు. మాధవి అదృ శ్యంగానే భావిస్తున్నామని మీర్‌పేట సీఐ నాగరాజు తెలియజేస్తున్నారు.

# యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి..! రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్

**హైదరాబాద్ :** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఇవాళ వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి



చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా స్పందించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు. తెలంగాణ అసెంబ్లీలో యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వీసీలను మాత్రం కేంద్రం నియవి ంస్తుందా ..? బీఆర్ఎస్ అభిప్రాయాలను యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్‌కు ఈ రోజే పంపామని మాజీ ఎంపీ తెలిపారు. యూజీసీ ముసాయిదా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయి. తక్షణమే కొత్త ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తు న్నాం. వీసీలను నియమించే అధికారం గవర్నర్‌కు కట్టబెట్టడం అప్రజాస్వామికం. డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి.. వీసీలను మాత్రం కేంద్రం నియమిస్తుందా..? చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి.. మృతుల శరీరాల్లో కాడిమియం ఆనవాళ్లు

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో అంతుచిక్కని వ్యాధి ప్రబలుతున్నది. దీంతో గత కొన్ని రోజుల నుంచి ఆ రహస్య వ్యాధి వల్ల సుమారు 17 మంది మరణించారు. బదాల్ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్టడీ చేస్తున్నది. అయితే ఆ అజ్ఞాత శత్రువు ఆనవాళ్లను గుర్తించే పనిలో ప్రభుత్వం ఉంది. డిసెంబర్ ఏడవ తేదీ నుంచి బదాల్ గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అయిదు మంది పరిస్థితి విషమంగా ఉన్నది. బాధితులు న్యూరో సంబంధిత లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆ పేషెంట్లలో కేంద్ర నాడీ వ్యవస్థతో పాటు మెదడు కూడా డ్యామేజ్ అవుతున్నట్లు పసికట్టారు. మృతులతో కాంటాక్టులోకి వచ్చిన సుమారు 300 మందిని క్వారెంటైన్ చేశారు. రాజౌరీలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వాళ్లను క్వారెంటైన్ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని



వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కనిపించని శత్రువుతో యుద్ధం జరుగుతున్నట్లు స్థానిక డాక్టర్లు తెలిపారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే రీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు రాజౌరీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అమర్‌జీత్ సింగ్ భాటియా తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని మాస్క్ లేకుండా విజిట్ చేశానని, తనకు ఎటువంటి అనారోగ్యం కలగలేదని డాక్టర్ భాటియా స్పష్టం చేశారు. వైరల్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, జూనాటిక్ సంక్రమణలు జరగడంలేదన్నారు. స్థానికులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. మృతుల శరీరాల్లో కాడిమియం ఆనవాళ్లు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ద్వారా తెలుస్తోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లక్నోలోని టాక్సికాలజీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన పరీక్షల్లో.. మృతుల శరీరాల్లో కాడిమియం ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే వారి శరీరాల్లోకి కాడిమియం మూలకం ఎలా ఎంటరైందన్న కోణంలో విచారణ సాగుతోందన్నారు. కాడిమియం చాలా విషపూరితమైన ఖనిజం. ఒకవేళ దాన్ని కడుపులోకి తీసుకున్నా.. లేక పీల్చినా.. దాని వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కలుషిత గాలి, ఆహారం, నీటి వల్ల కాడిమియం శరీరంలోకి వచ్చే ఛాన్సు ఉన్నది.

# సీఎం రేవంత్ రెడ్డి దావోస్ టూర్ బోగస్ మండిపడ్డ మన్నె క్రిశాంక్



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లాడుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉపయోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది. అందులో ఇప్పటివరకు వచ్చినవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థలు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీ వాస్తవ రూపం దాల్చలేదు. భట్టి విక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి తప్పుడు సమాచారం ఇవ్వొచ్చా..? మేఘా కంపెనీని రేవంత్ ఈస్ట్ ఇండియా కంపెనీతో పోల్చారు. ఈస్ట్ ఇండియా కంపెనీ యూరోప్‌లోనే ఉంది. దావోస్ కూడా యూరోప్‌లో ఉంది. మేఘా కంపెనీ యూరోప్‌కు చెందినదనే దావోస్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారా..? సన్ సంస్థ ఎండీ దావోస్‌లో లేకున్నా ఉన్నారని ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎంవో తప్పుడు ప్రకటన ఇచ్చింది. రాష్ట్రానికి సీఎంగా ఉన్న వ్యక్తి తప్పుడు సమాచారం ఇవ్వొచ్చా..? సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సంఘ్వీ స్థానంలో వేరే వ్యక్తితో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో దిగారు. అమెజాన్ సంస్థ పెట్టుబడులు కూడా కేసీఆర్ హయాంలో వచ్చినవే.. ఇప్పుడు వచ్చాయని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు అని మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. కొన్ని కంపెనీల పేర్లు అసలు మనుగడలోనే లేవు..పాకిస్తాన్‌కు చెందిన సంస్థ మెయిన్ హార్ట్ ఎండీతో రేవంత్ మరోసారి సమావేశమయ్యారు. మూసీ అభివృద్ధి పేరిట పాకిస్తాన్ సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది. డెస్టినేషన్ వెడ్డింగ్స్ చూశాము. ఇప్పుడు రేవంత్ రెడ్డి దావోస్‌లో మన రాష్ట్ర కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలు కుదుర్చుకుని డెస్టినేషన్ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌గా మార్చారు. గతంలో కుదిరిన ఒప్పందాలు ఎంత వరకు వాస్తవ రూపం దాల్చాయో శ్వేత పత్రం ప్రకటించాలి. బోగస్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని రేవంత్ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న కొన్ని కంపెనీల పేర్లు అసలు మనుగడలోనే లేవు. దావోస్ అంటే బోగస్‌గా మార్చిన ఘనత రేవంత్ రెడ్డిదే. సీఎం దావోస్ టూర్ కామెడీ సర్కస్‌గా మారింది. అంకెల గారడీ తప్ప పెట్టుబడుల లెక్కల్లో వాస్తవం లేదు అని మన్నె క్రిశాంక్ తెలిపారు. కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు పెట్టుబడులు..రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందు టెకీయే అన్న వాస్తవాన్ని రేవంత్ మరచినట్టున్నారు. పంప్డ్ స్టోరేజిపై అనేక పెట్టుబడులు కుదిరియాంటున్నారు. అసలు ఎనర్జీ పాలసీయే రూపొందించలేదని భట్టి విక్రమార్క అంటున్నారు. పాలసీ లేనిది ఒప్పందాలు ఎలా కుదుర్చుకుంటున్నారు..? డాటా సెంటర్లు వస్తున్నాయంటే కేసీఆర్ హయాంలో మెరుగుపడ్డ విద్యుత్ వ్యవస్థే కారణం. కేసీఆర్ పేరు తీసుకోవడానికి రేవంత్ నామోషే.. ఎవరెవరి పేర్లో చెబుతున్నారు. కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయి. చంద్రబాబు బిల్ గేట్స్ వంటి వారితో సమావేశమయ్యారు. రేవంత్ రెడ్డేమో మేఘా కృష్ణా రెడ్డి, పిచ్చారెడ్డితో భేటీ అయ్యారు. ఇక్కడి వాళ్ళతో భేటీ కావడానికి దావోస్ దాకా వెళ్లాలా..? జయేష్ రంజన్ కూడా రేవంత్ సహవాసంతో అబద్ధాలు నేర్చుకున్నారు. ప్రచార ఆర్భాటాలు బంద్ చేసి పెట్టుబడులపై శ్వేత పత్రం ప్రకటించాలి. టెకీలను అవమానపరుస్తున్న రేవంత్ రెడ్డి.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గెలుపులో టెకీ మస్క్ పాత్ర ఉందని మరచిపోవద్దు అని మన్నె క్రిశాంక్ సూచించారు.


# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం.. ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

**అమెరికా:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ వలసదారులను అరెస్ట్ చేయిస్తున్నారు. తాజాగా దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడిన సుమారు 500 మందికిపైగా వలసదారులను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. వందలమందిని దేశం నుంచి పంపించేశారువలసదారుల అరెస్ట్‌పై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో అధికారులు ఇప్పటి వరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టైన వారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారేనని తెలిపారు. అంతేకాకుండా సైనిక విమానాల్ని ఉపయోగించి వందలాదిమందిని బహిష్కరించినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని




వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధ్యక్షుడు ట్రంప్ నెరవేరుస్తున్నట్లు కరోలిన్ వివరించారు. కాగా, అక్రమ వలసలదారుల బహిష్కరణకు సంబంధించి తీసుకొచ్చిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదే అని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

# విశాఖలో సిద్ధమైన ఐటీ ఐకానిక్ భవనం.. కొత్త కంపెనీలకు రెడ్ కార్పెట్ స్వాగతం



**విశాఖ :** ఇప్పుడు అదనంగా మరో భవనాన్ని అందుబాటులోకి తెస్తోంది. నగరం నడిబొడ్డున 11 బహుళ అంతస్తుల్లో భవనాన్ని సిద్ధం చేస్తోంది. విశాఖలో ఐటీ రంగానికి ఆతిథ్యమిచ్చేందుకు కొత్త భవనాన్ని ప్రభుత్వం సిద్ధం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో కొత్త కంపెనీలు ప్రారంభించేందుకు చాలా సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అయితే తక్షణం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన వసతులు కోసం ఎదురుచూస్తున్నాయి. దీంతో గతంలో మిలీనియం టవర్ నిర్మించిన ప్రభుత్వం.. ఇప్పుడు అదనంగా మరో భవనాన్ని అందుబాటులోకి తెస్తోంది. నగరం నడిబొడ్డున 11 బహుళ అంతస్తుల్లో భవనాన్ని సిద్ధం చేస్తోంది. విశాఖకు తరలివస్తున్న ఐటీ కంపెనీలకు వసతుల సమకూర్చడంపై కూటమి ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఐటీ ఇండస్ట్రీ కోసం చకచక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం విశాఖ కేంద్రంగా గూగుల్, టీసీఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలు తమ కార్యకలాపాలు స్టార్ట్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. వీటితోపాటు దావోస్ సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న డేటా సెంటర్లు, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ కేంద్రాలు, చిప్ తయారీ సంస్థలు విశాఖలో ఏర్పాటు కానున్నాయి. అయితే వీటికి తగిన మౌలిక వసతులు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతో విశాఖలో వీఎంఆర్డీఏ నిర్మించిన బహుళ అంతస్తుల భవనాన్ని రెడీ చేసింది. వచ్చేనెలలో ఈ భవనం ప్రారంభానికి రంగం సిద్ధమవుతోంది. సుమారు 1.72 ఎకరాల్లో రూ. 87.50 కోట్లతో నగరం నడిబొడ్డున వీఎంఆర్డీఏ భవనాన్ని నిర్మిస్తున్నారు. నౌక ఆకారంలో ఉండే ఈ భవనంలో మొత్తం 11 అంతస్తులు ఉన్నాయి. ఇందులో ఆరు అంతస్తులను కార్యాలయాల నిర్వహణకు అనుగుణంగా తయారుచేస్తే, మిగిలిన ఐదు అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. మొత్తం 430 కార్లు, అంతే సంఖ్యలో దిచక్రవాహనాలు ఇక్కడ పార్క్ చేయొచ్చు. మొత్తం 1.65 లక్షల రావడంతో చెబుతున్నారు.

## మూడు పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. భయాందోళనలో విద్యార్థులు




**గుజరాత్ :** దేశంలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితం తమిళనాడులోని రెండు పాఠశాలలకు, నిన్న ముంబైలోని ఓ పాఠశాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలోని మూడు పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. వడోదర నవరచన స్కూల్ సహా మొత్తం మూడు పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఈ బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల్లోని విద్యార్థులను, సిబ్బందిని వెంటనే బయటకు పంపించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వడోదర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## ఇన్‌స్టాలో మైనర్లకు మోసగాళ్ల గాలం.. రక్షించిన పోలీసులు



**విజయవాడ :** ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ముగ్గురు మైనర్లను మోసగాళ్లు తీసుకెళ్తుండగా పోలీసులు సకాలంలో స్పందించి వారిని కాపాడారు. ఏపీలోని విజయవాడకు చెందిన ముగ్గురు బాలికలను మోసాగాళ్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకున్నారు. వారికి మాయమాటలు చెప్పి బెంగళూరు హైదరాబాద్‌కు తరలించేందుకు వ్యూహం పన్నారు. వ్యూహంలో చిక్కుకుపోయిన మైనర్లు ఇంట్లో చెప్పాపెట్టకుండా అదృశ్యమయ్యారు. దీంతో వారి తల్లిదండ్రులు వెంటనే ఫిర్యాదు చేయడంతో విజయవాడలోని అజిత్‌సింగ్ నగర్ పోలీసులు రాష్ట్రంలోని అన్ని పోలీసుస్టేషన్లకు సమాచారం అందించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గాలింపులో భాగంగా తెనాలి వద్ద ముగ్గురు బాలికలతో పాటు మరో ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు బాలికలను ఇంటికి చేర్చి తల్లిదండ్రులకు అప్పగించారు. అదృశ్యమైన కేసులో మరో బాలికను పోలీసులు పట్టుకుని ఇంటికి చేర్చారు. నిందితులపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అజిత్‌సింగ్ నగర్ పోలీసులు వెల్లడించారు.

## జైల్లో ఉన్నప్పుడు నాకు సీఎం పదవి ఆఫర్ చేశారు.. బీజేపీపై సిసోడియా సంచలన ఆరోపణలు




**ఢిల్లీ :** భారతీయ జనతాపార్టీ పై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తీహార్ జైల్లో ఉన్న సమయంలో బీజేపీ తనకు ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఓ జాతీయ మీడియాతో సిసోడియా మాట్లాడుతూ.. జైల్లో తాను ఇబ్బందులు పడుతున్న విషయం బీజేపీకి అర్థమైందన్నారు. దానికి తోడు తన భార్య అనారోగ్యం బారినపడటం, కుమారుడు చదువుకుంటున్నాడని తెలిసి వాళ్లు తనకు బీజేపీలో చేరాలంటూ ఆఫర్ ఇచ్చినట్లు చెప్పారు. అలా చేస్తే ఆప్ కూటమిని విచ్ఛిన్నం చేస్తామని, ఆ తర్వాత తనను సీఎంను చేస్తామని బీజేపీ నేతలు చెప్పినట్లు సిసోడియా వివరించారు. దీనికి అంగీకరించకుంటే సుదీర్ఘ కాలంపాటు జైల్లోనే ఉండాల్సి వస్తుందని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. 'కేజ్రీవాల్‌ను వదిలెయ్.. లేదంటే జైల్లోనే మగ్గిపో..' అంటూ అల్టిమేటం జారీ చేశారని సిసోడియా ఆరోపించారు. ఇతర పార్టీల నేతలను కొనుగోలు చేయడమే బీజేపీ విధానమని ఈ సందర్భంగా సిసోడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజల అవసరాలతో వారికి ఎటాంటి పట్టింపులూ ఉండవని వ్యాఖ్యానించారు. కేవలం అధికారం కోసమే ఆరాటపడుతున్నారన్నారు. వారి మాట వినకుంటే తప్పుడు కేసులతో జైలుకు పంపుతారని దుయ్యబట్టారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సిసోడియా 2023లో అరెస్టైన విషయం తెలిసిందే. దాదాపు 17 నెలల పాటు ఆయన తీహార్ జైల్లో ఉండాల్సి వచ్చింది. గతేడాది సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బయటకు వచ్చారు. ఇక వచ్చే నెల 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సిసోడియా జాంగ్‌పురా నుంచి పోటీ చేస్తున్నారు.

## ఓటమికి ఓడించే సత్తా ఉంటే ఓపికకు గెలిపించే సత్తా ఉంది పజ్జన్న మనువడి



**హైదరాబాద్ :** ఈ పేరు అందరికీ సుపరిచితమే.. అటు బీఆర్ఎస్ పార్టీలో.. ఇటు సికింద్రాబాద్ నియోజకవర్గంలో. పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న పజ్జన్నకు మాస్ ఫాలోయింగ్ ఎక్కువ. తన నియోజకవర్గంలో ఉండే పేద ప్రజల సమస్యలు వింటూ పరిష్కరి ంచు కుంటూ.. అందరితో కలిసిమెలిసి ఉండే కార్య సాధకుడు పజ్జన్న. అందుకే ఆయనను స్థాని కంగా దేవుడిలా ఆరాధిస్తారు. పజ్జన్న బాటలోనే ఆయన కుమారులు, మనువండ్లు కూడా పయ నిస్తున్నారు. అయితే పజ్జన్న మనువడు పొలిటికల్ డైలాగ్స్‌తో రెచ్చిపోయాడు. తన తాతను కీర్తి స్తూనే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జై కొట్టాడు. కారు గు ర్తుకే మన ఓటు అంటూ గులాబీ శ్రేణులను ఉత్తేజపరిచాడు. అంతటితో ఆగిపోలేదు.. ఓటమికి ఓడించే సత్తా ఉంటే.. ఓపికకు గెలిపించే సత్తా ఉంది.. ఓపికతో ఉంటే రానున్న రోజుల్లో విజయం మనదే.. అధికారం మనదే.. అని పజ్జన్న మనువడు చెప్పిన డైలాగ్స్ అదిరిపోయాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఇటీవల డెహ్రాడూన్ పర్యటనకు వెళ్లారు. పర్యటనలో ఉండగానే గుండెపోటుకు గురైన ఆయనకు అక్కడే స్టంట్ వేయించారు కుటుంబ సభ్యులు. అనంతరం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఇక పద్మారావును పరామ ర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు పలువురు ఆయన నివాసానికి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ వచ్చిన సందర్భంగా.. పద్మా రావు మనువడు పై డైలాగ్స్ చెప్పి, అందర్నీ ఆశ్చర్యపరిచాడు. పజ్జన్న మనువడిని గులాబీ శ్రేణు లు చప్పట్లతో అభినందించారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం



**ఆదిలాబాద్ :** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం నేరడిగొండ తండాకు చెందిన ఆడే గజానంద్ రైతు కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం పరామర్శించింది. కమిటీ చైర్మన్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, జోగు రామన్న ఎమ్మెల్సీలు ఎంసీ కోటి రెడ్డి, యాదవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ బాధిత కుటుంబం సాదకబాధలను అడిగి తెలుసుకున్నారు.

## రాత్రంతా పరిచయస్తుడితో బయటికి.. తెల్లారి ఇంట్లో వాళ్లు తిడతారని..!




**ముంబై:** ఆమె తనకు పరిచయం ఉన్న ఆటో డ్రైవర్‌తో బయటికి వెళ్లింది. రాత్రంతా అతడితో తిరి గింది. అక్కడ ఆమెపై ఆటోడ్రైవర్ అత్యాచా రానికి పాల్పడ్డాడు. దాంతో ఉదయం ఇంటికి వెళ్తే రాత్రంతా ఎక్కడికి వెళ్లావని ఇంట్లో వాళ్లు కొడతారనే భయంతో వింత నాటకం ఆడింది. రహస్య భాగం సర్జికల్ బ్లేడ్ పెట్టుకుని.. రక్త స్రావం కాగానే తనపై రేప్ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల విచారణలో అసలు ట్విస్ట్ బయటపడింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ముంబైలోని నలసోపారా టౌన్‌షిప్‌లో ఓ 20 ఏళ్ల మహిళ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటోంది. సోమవారం రాత్రి ఆమె తనకు పరిచయస్తుడైన ఆటో డ్రైవర్‌తో బయటకు వెళ్లింది. వారిద్దరూ ఆ రాత్రంతా హోటల్‌లో గడపాలని ప్లాన్ వేసుకున్నారు. కానీ సదరు మహిళ దగ్గర ఎలాంటి ఐడీ ప్రూఫ్ లేకపోవడంతో హోటల్ రూమ్ దొరకలేదు. దాంతో తమ ఇంటికి 12 కిలోమీటర్ల దూరంలోని ఆర్నాలా బీచ్‌కు వెళ్లారు. అక్కడ ఆటో డ్రైవర్ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తెల్లవారుజామున ఆమెను ఇంటి సమీపంలో వదిలేసి వెళ్లిపోయాడు. అయితే రాత్రంతా ఎక్కడికి వెళ్లావని ఇంట్లో వాళ్లు కొడతారనే భయంతో ఆమె ఇంటికి వెళ్లకుండా బయట ఓ సర్జికల్ బ్లేడ్ కొనుగోలు చేసింది. అనంతరం స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లి, సర్జికల్ బ్లేడ్‌ను ఓ ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి రహస్య భాగంలో పెట్టుకుంది. ఆపై రాళ్లు చొప్పించుకుంది. రక్తస్రావం కాగానే పోలీసులకు ఫోన్ చేసింది. తనపై అత్యాచారం జరిగిందని, దుండగుడు సర్జిబ్లేడ్, రాళ్లు చొప్పించాడని ఫిర్యాదు చేసింది. దాంతో హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఘటనపై ఎంక్వయిరీ చేశారు. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. ఆమె ఆటో డ్రైవర్‌తో తిరిగి ఇంట్లో వాళ్లు కొడతారనే భయంతో రేప్ నాటకం ఆడిందని వెల్లడైంది. దాంతో పోలీసులు ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేసి, బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు అత్యాచారం కేసు నమోదు చేశారు.

## ఏపీ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తుల ప్రమాణం



**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన జడ్జిలను పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభినందించారు. రాష్ట్ర హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులకు గాను ప్రస్తుతం 28 మంది పనిచేస్తున్నారు. ఇద్దరి నియమకంతో ఆ సంఖ్య 30కు చేరుకోంది. మరో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు రెండేళ్ల పాటు అదనపు న్యాయమూర్తులుగా , ఆతరువాత శాశ్వత న్యాయమూర్తులుగా నియమితులవుతారు. ప్రకాశం జిల్లాకు చెందిన జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు , కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తిగా హరిహరనాథ శర్మ పలు కోర్టుల్లో వివిధ సేవలను అందించారు.

## 50 లక్షల ఖరీదైన 20,000 మద్యం బాటిళ్లు సీజ్



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత వారం రోజుల నుంచి ఢిల్లీలో ఎక్సైజ్ అధికారులు సుమారు 50 లక్షల ఖరీదైన 20 వేల మద్యం బాటిళ్ల సీజ్ చేశారు. సీజ్ చేసిన దాంట్లో 15,376 లీటర్ల దేశీయ, విదేశీ అక్రమ మద్యం ఉన్నది. 1.5 కోట్ల విలువైన 32 వాహనాలను కూడా పట్టు కున్నారు. అక్రమ మద్యం సీజ్ కేసులో ఇప్పటి వరకు 52 కేసులను రిజిస్టర్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత సీజ్ చేసిన మొత్తం మద్యంలో 25 శాతం ఎక్సైజ్ శాఖదే ఉన్నది. హర్యానాతో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యాన్ని పట్టుకునేందుకు ఎక్సైజ్ ఇంటెలిజెన్స్ బ్యూరో తీవ్రంగా పనిచేస్తున్నది. 70 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు.

## ర్యాష్ డ్రైవింగ్ కేసులో ఎమ్మెల్యే కుమారుడికి 20 వేల ఫైన్




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ కుమారుడిపై ఢిల్లీ పోలీసులు కేసు బుక్ చేశారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపిన కేసులో అతన్ని మందలించారు. పోలీసులతో దురుసుగా ప్రవర్తించినందుకు కూడా అతనిపై కేసు బుక్ చేశారు. వివిధ రకాలుగా ట్రాఫిక్ ఉల్లంఘనల పాల్పడిన ఎమ్మెల్యే కుమారుడిపై 20 వేల జరిమానా కూడా విధించారు. బాట్లా హౌజ్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో.. ఇద్దరు అబ్బాయిలు ఓ మోటర్‌సైకిల్‌పై రాంగ్ లేన్‌లో రైడింగ్ చేస్తూ కనిపించారు. మార్చిన సైలెన్సర్‌తో పెద్దగా సౌండ్ చేస్తూ దూసుకెళ్లారు. వాహనాన్ని ఇష్టంవచ్చినట్లుగా రైడ్ చేశారు. ఆ మోటర్‌సైకిల్‌ను అడ్డుకుని, పోలీసులు ఆ రైడర్లను విచారించారు. వాహనం నడిపిన వ్యక్తి ఆప్ ఎమ్మెల్యేకు ఫోన్ చేశారని, అయితే ఆ వ్యక్తి జామియా నగర్ ఎస్‌హెచ్‌వోతో చాలా దురుసుగా మాట్లాడినట్లు తేలింది. బైక్ రైడింగ్ చేస్తున్న వ్యక్తి పోలీసులతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆప్ స్టిక్కర్ ఉన్నా.. కావాలని బైక్‌ను ఆపారని ఆ బైకర్ ఆరోపించాడు.

## వంద కోట్ల ఓటర్లు...ఇది కదా ప్రజాస్వామ్యమంటే !



**న్యూఢిల్లీ:** ఇక గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల నాటికి దేశంలోని ఓటర్లు 96.88 కోట్ల మందిగా ఉంటే 2025 జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లతో ఆ సంఖ్య కాస్త 99.1 ఓటర్లుగా ఒక్కసారిగా పెరిగిపో యింది. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ కి ఎంతో ఖ్యాతి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు ముప్ప యి అయిదు కోట్ల జనాభాతో స్టార్ట్ అయిన భారత్ పయనం ఇపుడు 144 కోట్ల మంది జనాభాకు చేరుకుంది. అంటే ఏడున్నర దశాబ్దాల కాలంలో నాలుగు రెట్లు దేశ జనాభా పెరిగింది అన్న మాట. ప్రతీ పద్దెనిందేళ్ళకూ దేశ జనాభా రెట్టింపు అయింది అన్న మాట. ఇక 1947 నుంచి నాలుగు దశాబ్దాల పాటు దేశంలో ఓటు వేసే వారి అర్హత వయసు 21గా ఉండేది. అది కాస్తా ఆనాటి యువ ప్రధాని రాజీవ్ గాంధీ చొరవతో ఆయన ప్రభుత్వం చేసిన నిర్ణయం వల్ల ఓటు హక్కు 18 ఏళ్ళకే వర్తింపచేస్తారు. అలా ఎక్కువ మంది ఓటర్లు ఎన్నికల క్రతువులో పాల్గొనడం జరుగుతూ వస్తోంది. ఇక పెరుగుతున్న జనాభా అందులో ఎక్కువగా యువజనుల పాత్రతో దేశంలోని ఓటర్ల సంఖ్య ప్రతీ ఎన్నికకూ అధికమవుతూ వతోంది. అలా చూస్తే కనుక లేటెస్ట్ గా కేంద్ర ఎన్నికల సంఘం అయింది.

# తమ్ముళ్లు అంత బలహీనంగా ఉన్నారా? ఇదేదో ఆలోచించాలి!

**అమరావతి :** అందుకే నారా లోకేష్ డిప్యూటీ సీఎం కావాలన్న డిమాండ్ తెరమీదికి వచ్చిందన్నది పల్లావారి ఉవాచ. కానీ, వాస్తవం ఇదేనా? అంటే.. కాదనేది విశ్లేషకుల మాట. ఏపీలో కూటమి సర్కారుకు నేతృత్వం వహిస్తున్న తెలుగు దేశం పార్టీ బలహీనంగా ఉందా? ముఖ్యంగా.. సీనియర్ నాయకులు, మంత్రులు కూడా.. బలహీనంగా ఉన్నారా? ఇప్పుడు ఇదే చర్చ తెరమీదికి వచ్చిం ది. ఎందుకంటే టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ట్రాప్‌లో తమ పార్టీ నాయకులు చిక్కుకుంటున్నారని.. కాలకేయులు తమ పార్టీని నాశనం చేసి.. కూటమిని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల తర్వాత.. సోషల్ మీడియాలో ఈ తరహా చర్చ తెరమీదికి వచ్చింది. వైసీపీ వంటి బలహీన పార్టీ(11 మంది ఎమ్మెల్యేలు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు) బలమైన టీడీపీ నేతలను ప్రభావితం చేస్తోందా? అనేది సందేహం. ఇటీవల నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎంను చేయాలన్న డిమాండ్లు వినిపిం చాయి. దీనిపై ఉత్తరాంధ్ర నుంచి సీమ వరకు నాయకులు పలు వ్యాఖ్యలు చేశారు. అయితే.. చంద్రబాబు జోక్యంతో ప్రస్తుతం ఈ వాదన వీగిపోయింది. కానీ, దీనివెనుక వైసీపీ ఉందని.. కూటమిపై కుట్రలు చేస్తోం దని పల్లా చెప్పుకొచ్చారు. అందుకే నారా లోకేష్ డిప్యూటీ సీఎం కావాలన్న డిమాండ్ తెరమీదికి వచ్చిందన్నది పల్లావారి ఉవాచ. కానీ, వాస్తవం ఇదేనా? అంటే.. కాదనేది విశ్లేషకుల మాట. ఎందుకంటే.. పదవులు ఆశిస్తున్న కొందరు టీడీపీ నాయకులు.. సీనియర్లు కూడా.. నారా లోకేష్‌ను కాకాపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనను మచ్చిక చేసుకోవడం ద్వారా.. పదవులు పొందే ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగానే డిప్యూటీ సీఎం అనే డిమాండ్ తెరమీదికి వచ్చిందని చెబుతున్నారు. ఒకవేళ.. దీని వెనుక వైసీపీ నేతలు కానీ... ఆ పార్టీ అధిష్టానం కానీ ఉంటే.. అది పూర్తిగా టీడీపీ వైఫల్యమే అవుతుందని కూడా చెబుతున్నారు. ఏమాత్రం బలం



లేని వైసీపీ నేతలు చెప్పినట్టు బలమైన టీడీపీ నాయకులు వింటారా? అంటే.. ప్రతిపక్షం అధికార పక్షాన్ని ఆడిస్తోందా? అనేది ప్రశ్నలుగా మిగిలాయి. అంతేకాదు.. అధికార పార్టీ ఎమ్మెల్యేలు మరీ అంత బలహీనంగా ఉన్నారా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి.

# ఎమ్మెల్యేలపై టీడీపీ క్యాడర్ తిరుగుబాటు? తప్పెవరది?



**గుంటూరు:** అయితే గెలిచిన ఎమ్మెల్యేలు కార్యకర్తలను విస్మరించి తమ చుట్టూ భజన బృందానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని విమర్శిస్తున్నారు. మొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, నిన్న నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పార్థసారథి, నేడు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్.. ఇలా ఒక్కో ఎమ్మెల్యేపై టీడీపీ క్యాడరులో అసంతృప్తి పెరిగిపోతోంది. దాడులు చేసేంత తీవ్రంగా పరిస్థితి మారిపోతోంది. ఏడు నెలల వ్యవధిలోనే టీడీపీ క్యాడరులో అసహనం డేంజర్ బెల్ మోగిస్తుందా? పార్టీ అధిష్ఠానం ఏం చేస్తోందనేది పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ డిబేట్ గా మారింది. క్రమశిక్షణకు మారుపేరైన టీడీపీలో కార్యకర్తలు కట్టు తప్పుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీరుపై సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు గురువారం దాడి చేయడం పెద్ద చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే గెలుపునకు తాము ఎంతో కష్టపడితే విజయం సాధించిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని కార్యకర్తలు ఆగ్రహిస్తున్నారు. ఈ కారణంతో కొందరు పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. టీడీపీలో ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేకపోవడంతో అధిష్ఠానం కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. కార్యకర్తల్లో వచ్చిన మార్పును పార్టీ ఎలా చక్కదిద్దుతుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా గత ఐదేళ్లు తీవ్ర నిర్బంధం ఎదుర్కొన్న టీడీపీ కార్యకర్తలు, పార్టీ గెలిచాక ఎక్కువ గుర్తింపు, గౌరవం కోరుకుంటున్నారు. అయితే గెలిచిన ఎమ్మెల్యేలు కార్యకర్తలను విస్మరించి తమ చుట్టూ భజన బృందానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని విమర్శిస్తున్నారు. గురువారం గుంటూరులో జరిగిన దాడికి ఇదే కారణమని పార్టీ వర్గాల సమాచారం. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత రెండు ఎన్నికల్లోనూ వైసీపీయే గెలిచింది. వాస్తవానికి ఈ సీటులో టీడీపీయేతర వర్గాలకే ఎక్కువ బలం ఉండేది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం సీన్ రివర్స్ అయింది. ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ భారీ విజయం సాధించారు. ఆయన విజయం కోసం పనిచేసిన మైనార్టీ నేతలను ఎమ్మెల్యే విస్మరిస్తున్నారని ఆవేదన ఇటీవల కాలంలో ఎక్కువవుతోంది. దీనికి తగ్గట్టే గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ నివాళి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అయితే ఆ ప్రాంతంలో టీడీపీ నేతలు ఫెరోజ్, ఇంతియాజ్, రియాజ్ ఉంటున్నారు. వీరికి కనీస సమాచారం లేకపోవడంతో ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే వారిపై ఫైర్ అవ్వడంతో దాడికి దిగారు. ఈ ఘటన టీడీపీలో సంచలనం రేపింది. ఒక్క గుంటూరులోనే కాదు గతంలో శింగనమలలోనూ ఎమ్మెల్యే బండారు శ్రావణి అక్రమ కేసులు బనాయిస్తున్నారని టీడీపీకే చెందిన ప్రసాద్ అనే గ్రామస్థాయి నేత ధర్నాకు దిగాడు. పార్టీకి 30 ఏళ్లుగా పనిచేస్తే ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి డబ్బులు అడుగుతున్నారని ఆయన వాపోయాడు. అదేవిధంగా ఎన్నికల ముందే వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన మంత్రి పార్థసారథిపైనా టీడీపీ కార్యకర్తలు రగిలిపోతున్నారు. పార్టీ కోసం కష్టపడిన తమకంటే ఎక్కువగా వైసీపీ వారికే మంత్రి ప్రాధాన్యమిస్తున్నారనే ఆవేదనతో నియోజకవర్గానికి చెందిన 500 మంది కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఇలా పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే కార్యకర్తల్లో అసమ్మతి వ్యక్తమవుతుండటంపై టీడీపీ అధిష్ఠానం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఎమ్మెల్యేలు, మంత్రుల వైఖరి మార్చుకోవాలని, కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాలని సూచిస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదంటున్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను తమ సామ్రాజ్యంలా భావిస్తూ కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తుండటంతో వారిలో అసహనం పెరిగిపోతోందంటున్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయిస్తానని చెబుతున్న యువనేత లోకేశ్ రంగ ప్రవేశం చేస్తేనే మార్పు వస్తుందని ఆశిస్తున్నారు. మొత్తానికి ఎమ్మెల్యేలకు కార్యకర్తలకు మధ్య పెరిగిపోతున్న గ్యాప్ తగ్గించేలా అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకుంటుదనేది ఆసక్తికరంగా మారింది.

# అద్దె ఇంట్లో ఉండే ఆ అధికారి ఇంటిని తనిఖీ చేస్తే.. గోతాల్లో నోట్ల కట్టలు

**అమరావతి :** గౌరవప్రదమైన స్థానంలో జాబ్ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి గురించి తాజాగా వెలుగు చూసిన వాస్తవాల గురించి తెలిస్తే నోట మాట రాదంతే. గౌరవప్రదమైన స్థానంలో జాబ్ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి గురించి తాజాగా వెలుగు చూసిన వాస్తవాల గురించి తెలిస్తే నోట మాట రాదంతే. బిహార్ లో వెలుగు చూసిన ఈ అరాచక అధికారి వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. అద్దె ఇంట్లో ఉంటూ.. భారీగా చేపట్టిన అవినీతి కార్యకలాపాలకు నిదర్శనంగా గోతాల్లో దాచి ఉంచిన నోట్ల కట్టలు బయటకు వచ్చి అవాక్కు అయ్యేలా చేస్తున్నాయి. ఇంతకూ అసలేం జరిగిందంటే.. బిహార్ లోని బెట్టియ జిల్లాకు చెందిన డీఈవో రజనీకాంత్ ప్రవీణ్ అనే ఒక అధికారి ఉన్నారు. ఆయన నివాసం ఒక అద్దె ఇంట్లో. కానీ.. ఆయనపై పెద్ద ఎత్తున ఆరోపణలు. దీంతో.. అతడి ఇంటిని సోదాలు చేసేందుకు వెళ్లారు. అద్దె ఇంట్లో ఉండే అధికారి ఇంట్లో తనిఖీలా? ఏమైనా దొరుకుతాయా? అన్న సందేహం ఇంటికి వెళ్లారు. అనుకున్నట్లే



తనిఖీల్లో భాగంగా ఏమీ దొరకలేదు. అదే ఇంట్లో ఒక మూలన గుట్టగా పెట్టి ఉన్న గోతాల బ్యాగులు కనిపించాయి. రైసు బ్యాగుల్లో ఏదో వస్తువుల్ని నింపి ఉంటారన్న ఉద్దేశంతో తనిఖీకి వెళ్లిన విజిలెన్స్ అధికారులు వాటిని పెద్దగా పట్టించుకోలేదు. అయితే.. ఏమీ దొరకని నేపథ్యంలో ఆ గోతాల్లో ఏం ఉన్నాయా? అన్న సందేహంతో వాటిని విప్పి చూసి అవాక్కు అయ్యారు. ఆ గోతాల నిండా డబ్బుల కట్టలు కనిపించటంతో తనిఖీ అధికారుల నోట మాట రాని పరిస్థితి. అక్కడున్న గోతాల్ని విప్పుదీయగా.. అన్నింట్లోనూ భారీగా నోట్ల కట్టలు దర్శనమివ్వటంతో అవాక్కు అయ్యారు. భారీగా బయటపడిన నోట్ల కట్టల్ని మాన్యువల్ గా లెక్కించటానికి చాలా టైం పడుతుందన్న ఉద్దేశంతో.. బ్యాంకులకు వెళ్లి మెషిన్లు తెచ్చి మరీ లెక్కలు వేస్తున్నారు. మూడేళ్లుగా బెట్టియలో పని చేస్తున్న ఆక్న పోగేసిన సంపదనుచూసినోళ్లంతా ముక్కునవేలేసుకుంటున్నారు. బిహార్ విద్యా వ్యవస్థ మీద తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడ పరీక్షా పేపర్లను అమ్ముకుంటారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే జిల్లా విద్యాశాఖాధికారులు కోట్లకు పడగలెత్తినట్లుగా చెబుతారు. దీనికి నిలువెత్తు రూపంగా తాజా ఉదంతాన్ని చెబుతున్నారు.

# ట్రంప్ పిడుగు... పార్ట్ టైమ్ జాబ్స్ మానేస్తున్న భారతీయ విద్యార్థులు!



**అమెరికా:** ఈ నేపథ్యంలోనే బహిష్కరణ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు చాలా మంది విద్యార్థులు తమ పార్ట్ టైమ్ ఉద్యోగాలను వదులుకుంటున్నారని అంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. ఇమ్మిగ్రేషన్స్ పై తన వైఖరిని స్పష్టంగా తెలియజేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో... భారతీయ విద్యార్థుల్లో ఆందోళనలు పెరిగాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే బహిష్కరణ ప్రమాదం నుంచి తప్పిం చుకు నేందుకు చాలా మంది విద్యార్థులు తమ పార్ట్ టైమ్ ఉద్యోగాలను వదులుకుంటున్నారని అంటున్నారు. అవును... అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే వీసా, ఇమ్మిగ్రేషన్ నిబంధలను కఠినతరం చేస్తున్నామంటూ అటు ప్రపంచ దేశాలకు, ఇటు ఇప్పటికే యూఎస్ లో ఉన్న వలసదారులకు షాక్ ఇచ్చారు ట్రంప్. ఇదే సమయంలో.. ఎఫ్-1 వీసాపై వచ్చిన విదేశీ విద్యార్థులకు సంబంధించిన నిబంధనలు కఠినతరం చేశారు. విదేశీ విద్యార్థుల పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో అమెరికాలో చాలా నిబంధనలు ఉంటాయి. ఇందులో భాగంగా.. అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు క్యాంపస్ లో మాత్రమే వారానికి 20 గంటలు పని చేసే అవకాశం లభిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india  News9India_  news9telugudaily

# ఆర్టీసి డ్రైవర్లను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**24/1/2025/ నారాయణపేట జిల్లా :** నేడు ఆర్టీసి డ్రైవర్ల దినోత్సవ సం దర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్ స్టాండ్ లో ఆర్టీసీ డ్రైవర్లను,ఉద్యోగులు, ఘనంగా సన్మానించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా"వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే ఆర్టీసీ డ్రైవర్లు,కార్మికులు, ప్రయాణికులతో కలసి స్థానిక బస్ స్టాండ్ లో టీ తాగుతూ ఆర్టీసీ కార్మికులు, డ్రైవర్లతో మాట్లాడడం జరిగింది.మమ్మల్ని గుర్తించి ఆర్టీసీ దినోత్సవ సందర్భంగా సన్మానించి నందుకుగాను గౌరవ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపిన డ్రైవర్లు లిఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ సింగ్, గొల్లపల్లి నారాయణ, నాగేశ్వర్ రావు, వాకిటి భాస్కర్,శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రగతి సేవా సమితి
## ప్రగతి సేవా సమితి పేద, నిరుపేదలకు అండగా ఉంటుంది

**ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్**



**:-నెల్లికుదురు** :మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు రూరల్ ప్రగతి సేవా సమితి పేద, నిరుపేదలకు అండగా ఉంటుందని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శు క్రవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో ప్రగతి పొదుపు సంఘం సభ్యురాలు నిరుపేద కుటుంబానికి చెందిన బూర రేణుక (37) గత నాలుగు రోజుల క్రితం విష జ్వరం తొ చికిత్స పొందుతూ మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రి లో మరణించగా విషయం తెలుసుకున్న ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మృతురాలి ఇంటికెళ్లి పరామర్శించారు. అనంతరం 2,000/- రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భగా తను మాట్లాడుతూ
మృతురాలు గత నాలుగు నెలలుగా ప్రగతి సేవాసమితి పొదుపు సంఘంలొ చేరి పొదుపు చేసుకుంటుందని అన్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తెలు ఉన్నారని చిన్న కుమార్తె పై చదువులకు ప్రగతి సేవాసమితి ద్వార చదివిస్తామని.తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, విలేజ్ కో ఆర్డినేటర్ బొల్లంపెల్లి సంధ్య మృతురాలి భర్త సూరయ్య,కుమార్తెలు సౌమ్య, సంగీత కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది సభ విజయవంతం చేయండి
## సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**:-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25వ తేదీన సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా మహబూబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ సభ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను కార్మిక కర్షక శ్రామిక పేద బడుగు బలహీన వర్గాల అనగారిన వర్గాల ప్రజలు వామపక్షవాదులు హాజరై జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అదేవి ధంగా సిపిఐ మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని రానన్న భవిష్యత్తు రోజుల్లో మహబూబాబాద్ జిల్లాలో సిపిఐ పార్టీ ఒక బలమైన శక్తి నిరంతరం ప్రజల మధ్యన ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఈ శతాబ్ది బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూన నేనే సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు కావున కమ్యూనిస్టు వాదులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ యాకన్న సమ్మయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు**



**తేదీ, జనవరి 23, 2025 నిర్మల్:** జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిర్లో ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్ర (మిషన్ శక్తి ) బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఈనెల 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఆడపిల్లల ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించాలన్నారు. గర్భస శిశు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ను ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాలలు కళాశాలలు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళ సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములవారిని దర్శనం చేసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు రామ సహాయం సురేందర్



**మరిపెడ** :మహబూ బాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో సీతారామాలయంలో గల సీతారాములవారిని దర్శనం చేసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు రామ సహాయం సురేందర్ రెడ్డి వారి వెంట మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరదరాజేశ్వర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరా రెడ్డి గంట్ల రంగారెడ్డి మాజీ సర్పంచ్ రామ్ లాల్ మాజీ ఎంపిటిసి అంబరీష మెంచ్ అశోక్ అఫ్జల్ గుండ గాని సుందర్ గౌడ్ గుడి కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వసంత పంచమి వేడుకలకు బాసర ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**తేదీ, జనవరి 23, 2025 నిర్మల్:** జిల్లా కేంద్రంలోగురువారం రోజున సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసంత పం చమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2, 3 వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసి తగిన విధంగా క్యూలైన్లను, అదనపు అక్షరాభ్యాస మం డపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, వృ ద్ధులకు పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తు లకు వసతి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలు చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు రోజులపాటు భక్తులకు నిరంతరం అన్నదానం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందు బాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి భక్తులను రవాణా చేయనీయకుండా, అధిక చార్జీలు వసూలు చేయకుండా పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి నది, సరస్వతి ఆలయం దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించి దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

ఈ సమావేశంలో బాసర దేవాలయ ఈవో నవీన్ కుమార్. అసిస్టెంట్ ఈవో సుదర్శన్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మత్స్యశాఖ ఏడి రాజ నరసయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటాం భరోసా ఇస్తున్నాం

**ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం**



**షాద్ నగర్ జనవరి24:** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం నేరడిగొండ తండాకు చెందిన ఆడే గజానంద్ రైతు కుటుంబాన్ని శు క్రవారం బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం పరామర్శించింది. కమిటీ చైర్మన్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, జోగు రామన్న ఎమ్మెల్సీలు ఎంసీ కోటి రెడ్డి, యాదవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బాధిత కుటుంబం సాదకబాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యయన కమిటీలు నియమించారన్నారు. అందులో భాగంగా నేడు ఇక్కడికి వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మృతుడు గజానంద్ కుటుంబానికి సొంత డబ్బులు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజలను, రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. త్వరలోనే కేసీఆర్ నాయకత్వంలో మంచి వస్తాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రైతు ఆత్మహత్యల అధ్యయనం కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు జోగు రామన్న, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటి రెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, బాజీ రెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ సహకార యూనియన్ రాష్ట్ర చైర్మన్ రాజా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని వార్డ్ నెంబర్ 7 రాహుల్ నగర్ బుద్ధ విహార్ దగ్గర వార్డు సభ నిర్వహించడం



**తేదీ, జనవరి, 24, 2025 :**శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని వార్డ్ నెంబర్ 7 రాహుల్ నగర్ బుద్ధ విహార్ దగ్గర వార్డు సభ నిర్వహించడం జరిగింది కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రావ్ అధ్యక్షతన భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, ప్రారంభించడం జరిగింది మరియు చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పాల్గొన్నారు. మోతిరామ్, మెప్మా స్టాఫ్ సభ్యులు ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజల యొక్క కొత్త రేషన్ కార్డు లు. ఇందిరమ్మ ఇండ్లు. రైతు భరోస. మొదలగు పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం జరి గింది ముఖ్యంగా గత సంవత్సరము ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిలో కొందరికి రాకపోవడంతో ఈసారి అందరూ వచ్చి దరఖాస్తులు చేసుకోవడం జరిగింది ఈ కార్య క్రమ ంలో పోలీస్ సిబ్బంది ఎస్సై గౌస్ సార్ పోలీస్ సిబ్బంది కు ఉదయం నుంచి పర్యవేక్షించారు

## అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోండి : పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు




**మద్దూరు (జనవరి 24) :** శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర జరిగిన గ్రామ సభలో పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తుల ప్రక్రియ గ్రామసభలతోనే ముగిసిపోదని అర్హులై ఉండి కూడా గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోని వారు తమ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి కలిసి దరఖాస్తులు ఇవ్వవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలనను చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు అక్కడక్కడ గొడవలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది రాజకీయ నిరుద్యోగులు కల్పించే భ్రమలో ప్రజలు పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మోహన్ భగవత్ పై ఫిర్యాదు



**జీడిమెట్ల :** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యుఐ నాయకులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సిఐ మల్లేష్ గారికి ఫిర్యాదు చేశారు.మోహన్ భగవత్ రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా, "భారతదేశం నిజమైన స్వాతంత్ర్యం అప్పుడే సాధించింది" అనే వివాదాస్పద వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానించడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. అదేవిధంగా, ఆదివాసీలపై చేసిన "దేశ వ్యతిరేకులు" అనే వ్యాఖ్యలు వారి గౌరవానికి నష్టం కలిగిస్తూ, మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యుఐ నాయకులు ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై భగవత్ పై దేశద్రోహం, విద్వేషాలను ప్రోత్సహించడం మరియు ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యల కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగం, జాతీయ సమగ్రతను కాపాడుకోవడం కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలబడి స్పందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర అరుణ్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాకేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ 128, 131 డివిజన్ ప్రెసిడెంట్లు బాలకృష్ణ, అజీజ్, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, రవి కిరణ్, యువజన కాంగ్రెస్ 129 డివిజన్ ఉపాధ్యక్షులు గురుమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలపై చర్యలు తీసుకోండి.! ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం

**కిడ్నీ రాకెట్ దోపిడీని అరికట్టాలని డిమాండ్**



**కుత్బుల్లాపూర్ :** సరూర్ నగర్, కొత్తపేట్ లో ఇటీవల కాలంలో అల్కానందా హాస్పిటల్ లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీని నిరసిస్తూ శుక్రవారం, సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించరూ. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నగర్లో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటలు ప్రభుత్వాన్ని, ప్రజలను లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కనిపిస్తూనే ఉన్నాయని , కానీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు ఆయా ఆస్పత్రి యాజమాన్యాల యాజమాన్యాలపై ప్రేమను చూపిస్తూ, మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని , దాని పర్యావసరమే నేడు సరూర్నగర్ కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందని,దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని సిపిఐ నాయకులు అన్నారు. కావున ఇప్పటికైనా ప్రజలు కానీ, సంస్థలు కానీ ఆసుపత్రిలో జరిగిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సినటువంటి వైద్యులు ఆసుపత్రి యాజమాన్యాలు డబ్బు వ్యామోహంతో వారి విధులను నిర్వర్తించకుండా కేవలం డబ్బులు వసూళ్ల పైన దృష్టి పెడుతున్నారని కావున అన్ని ఆసుపత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవుడి ఆలయంలో ప్రియాంక పూజలు

**కామారెడ్డి,జనవరి 24**:బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఉన్నటుండి ఆలయాల చుట్టూ తిరుగుతోంది. ఇటీవల అమెరికా నుంచి హైదరాబాద్ కు వచ్చిన ప్రియాంక వరుసగా ఆలయాలను సందర్శిస్తోంది. శుక్రవారం కామారెడ్డి జిల్లాలో దోమకొండ మండల కేంద్రంలోని మహదేవుని ఆలయాన్ని సందర్శించింది ప్రియాంక. ఆలయంలో ప్రత్యేక పూజాలు చేసి.. స్వామివారి ఆశీర్వాదం తీసుకుంది. ఈ సందర్భంగా దిగిన ఫోటోలను నటి ఇన్ స్టా స్టోరిలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అమెరికా నుంచి వచ్చి రాగానే ముందుగా ఈ అమ్మడు.. చిలుకూరి బాలాజీ ఆలయాన్ని సందర్శించింది.

## తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడలో

### 1253 రోజులుగా పేదలకు అన్నదానం

**వేములవాడ :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1253 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున శివపురం, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా నాగుల చంద్రశేఖర్ భవాని దంపతులు, రేగూరి రాములమ్మ, రేగూరి వేణుగోపాల్ స్వాతి దంపతులు, రేగూరి ప్రదీప్ దీప్తి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామ డుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 9246939388 నంబరు ద్వారా సంప్ర దించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, అయాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 న ఇల్లందులో జరుగు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు:**ఈనెల 31న ఇల్లెందులో జరుగు టి యు సి ఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను కోరారు. శుక్రవారం జరిగిన ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి దుమ్ము, ధూళిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు కూడా పనిచేస్తున్నప్పటికీ వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం వివక్ష చూపుతోందని విమర్శించారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ సింగరేణిలో చెల్లించకపోవడం సరైనది కాదన్నారు. నర్సరీ లాంటి కొన్ని డిపార్ట్మెంట్లలో కనీస వేతనాలు, సీఎం పిఎఫ్, బోనస్ లాంటి తదితర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు నేటికి కల్పించకపోవడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని హామీని ఇచ్చి, అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిన వేతనాలు పెంచకపోవడం సరైనది కాదన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, కనీస వేతనాలు, సీఎం పిఎఫ్, బోనస్ లాంటి తదితర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు కాని డిపార్ట్మెంట్లలో తక్షణమే అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభలో ఈ సమస్యలు అన్నింటిపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటుందని ఈ మహాసభకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా నాయకులు జెల్లా అశోక్, ప్రగతిశీలా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వి. జానయ్య, పి. సంజీవరెడ్డి. నాయకులు జె. యాకయ్య, విజయ్, దేవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించాలి దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి



**భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని కలిసిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు**

**భద్రాచలం:**రోజురోజుకీ మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు కృషి చేయాలని ఇంటా బయట మహిళలపై జరిగే దాడులను నివారించేందుకు నిఘా వ్యవస్థను పెంచాలని దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. శుక్రవారం దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎదురవుతున్న పలు సమస్యలను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ దృష్టికి వారు తీసుకువెళ్లారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం మహిళల కోసం దిశ అనేక రకాల సామాజిక సేవ కార్యక్రమం నిర్వహిస్తుందని ఏఎస్పీకి తెలిపారు. అదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గంజాయి గుడుంబా వంటి మత్తు పానీయాలకు యువత బానిసలు అవుతున్నారని ఆ మత్తులో యువతులపై మహిళలపై దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని నివారించేందుకు నిఘా వ్యవస్థ పెంచాలని ఏస్పిని కోరారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీసు వ్యవస్థ ఆదర్శవంతంగా పనిచేస్తుందని అన్నారు. తను కలిసిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులను ఉద్దేశించి ఏఎస్పి విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ఏ సమయంలో వచ్చిన పోలీస్ స్టేషన్ తలుపు తెరిచి ఉంటాయని మహిళ రక్షణ కోసం 24 గంటల పాటు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సభ్యులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి బి ఆర్ ఎస్ ములుగు నియోజక వర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి



**ములుగు బ్యూరో:**ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన పూజారి రజిత పొలంలో కరెంట్ షాక్ కు గురై మృతి చెందగా ములుగు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడి నాగజ్యోతి వారి



నివాసంకు వెళ్లి భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి ప్రకటించారు. అనం తరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఆమె మహిళా రైతు కరెంట్ షాక్ మూలంగా పొలంలో మృతి చెందడం చాలా బాధాకరమని, మృతురాలి కుటుంబానికి 30 లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలు

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### బాలికలు జీవితంలో ఉన్నత స్థితిలో నిలిచేందుకు చిన్నతనం నుంచే ఉన్నత బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు





**తేదీ, జనవరి 24, 2025- నిర్మల్:** జిల్లా కేంద్రంలోనిశుక్రవారం రోజున పట్టణంలోని రాంనగర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, కు విద్యార్థులు బ్యాండు మేళాతో ఘన స్వాగతం పలికారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని ఈ ప్రత్యేకమైన రోజు సమాజానికి బాలికల పాత్ర ఎంత ముఖ్యమైందో గుర్తు చేస్తుందని తెలిపారు. బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలు. వారి ప్రతిభ, కృషి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అతిథులు, ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థులందరికీ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలకు సరైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారిని కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తించడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఒక బాలిక చదువుకుంటే, ఒక్క కుటుంబమే కాదు, ఒక సమాజం విద్యావంతం అవుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం బేటీ బచావో, బేటీ పడావో, సుఖన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు ఇప్పటినుంచే ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణతో ఉంటూ చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు. దేశాభివృద్ధి ఆడపిల్లల చదువుతో ముడిపడి ఉందని తెలిపారు. విద్యతో పాటుగా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమాజంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 1098 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సెల్ఫీ కేంద్రం వద్ద ఫోటోలు దిగారు. అధికారులు విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులంతా భాద్యతగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిటిడిఓ అంబాజి, మెప్మా పిడి సుభాష్, నిర్మల్ పట్టణ ఎంఈవో నాగేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, సీడబ్ల్యూసీ ఛైర్మెన్ వాహీద్, సిడిపివోలు, ఇతర అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బి.సి ల ప్రత్యేక రాజకీయ పార్టీ రావాలి

# బి.సి ల రాజకీయ చైతన్యంకై గ్రామాలకు తరలాలి

### స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్ల గెలుపుకై బి.సి ఇంటలెక్టువల్ ఫోరం కృషి

### బి.సి ఇంటెలెక్టువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు



**హనుమకొండ:**బి.సి సమాజ విముక్తి కోసం రాజ్యాధికారం అవసరమని, రాజకీయ చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని బి.సి ఇంటలెక్టువల్ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు అన్నారు. భారత రత్న జననాయక్ కర్పూరి ఠాకూర్ 102 వ జయంతి సందర్భంగా "స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి ల పాత్ర" అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్ లో బి.సి ఇంటెలెక్టువల్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం ఉద్యమిస్తున్న బి.సి లు దోపిడీ అదిపత్య కులాల రాజకీయ పార్టీలను వీడాలని పిలుపునిచ్చారు. బి.సి ల ఓట్లు బి.సి లు వేసుకోవాలని పిలుపునిస్తున్న ఉద్యమకారులు, మేధావులు కలిసి బి.సి నాయకత్వంలో ప్రత్యేక పార్టీ తీసుకురావాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినంకా కూడా బి.సి జనగణన కోసం పోరాటాలు చేయడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారని ఆ హామీ అమలయ్యే వరకు పోరాటం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బి.సి అభ్యర్థుల విజయం కోసం బి.సి ఇంటలెక్టువల్ ఫోరం నాయకులు చైతన్య సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లను బి.సి లు గెలవడమే లక్ష్యంగా బి.సి ఇంటలెక్టువల్ ఫోరం కృషి చేస్తుందని అన్నారు. పల్లెలో గెలిస్తేనే డిల్లీనీ గెలవచ్చుని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి శక్తిని రాజకీయ శక్తిగా మార్చినప్పుడే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. బి.సి చైతన్యం కోసం ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ముందు తెలంగాణలో 400 కిలోమీటర్ల పాద యాత్ర చేశామని, ప్రజలను చైతన్యం చేసి ఐక్యత చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ బహుజన ర్యా వచ్చే వరకు విశ్రమించదని అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ కన్వీనర్ గొల్లపెల్లి వీరస్వామి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన కర్పూరి ఠాకూర్ చాలా సాధారణమైన జీవనం గడిపాడని, తన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, కార్పూరి ఠాకూర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం బి.సి సమాజం ఐక్యంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి స్వాగత వచనాలు డాక్టర్ కొంగ వీరాస్వామి పలుకగా ప్రొఫెసర్లు కూరపాటి వెంకటనారాయణ, దినేష్, విజయ్ బాబు, దిగంబర్ రావు, మాజీ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొలిపాక శ్రీలత, డాక్టర్ సాయిని స్వప్నిల్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, రామనాథం, వివేకానంద, వివిధ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తాడిశెట్టి క్రాంతీకుమార్, గొల్లపెల్లి వీరాస్వామి, రజనీ కుమార్, తిరునగరి శేషు, చందా మల్లయ్య, కటకం నరింగరావు, పి అశోక్, చామకూర రాజు, అవ్వారు వేణు, కొమరయ్య యాదవ్, సి హెచ్ రాములు, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల శ్రేయస్సుకు పాటుపడాలి




**తొర్రూరు :**బాలికల శ్రేయస్సుకు అందరూ పాటుపడాలని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొనికెన కుమారస్వామి తెలిపారు.జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.నవసమాజ ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఆడపిల్లలు , మహిళలు కష్టం కలిగితే 108, 100కు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు నేరమని, వీటిని ప్రోత్సహించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.లయన్స్ డాక్టర్ శారద మాట్లా డుతూ..గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం అమలులో ఉన్నప్పటికీ పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలియగానే గర్భస్రావం చేయించడం ఇప్పటికీ కొనసాగడం దురదృష్టకరమన్నారు.డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శృతి లు మాట్లాడుతూ.... కిశోర బాలికల్లో రక్తహీనత సమస్యగా మారిందని, దానికి పోషకాహారం తీసుకోవడమే పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్న ముఖ్యమంత్రి ని ఘనం గా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్

**షాద్ నగర్ జనవరి24:** సింగపూర్, దావోస్ పర్యటనలు విజయ వంతంగా ముగించుకొని తిరిగి హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ బృందానికి ఎయిర్ పోర్టు వద్ద షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి

### కేరళ తరహాలో మున్సిపాలిటీలలో ఉపాధి పనులు కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న




**:-మరిపెడ :**పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజే యాలని కేరళ తరహాలో ఉపాధి పనులు మున్సిపాలిటీలో కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జనవరి 24న శుక్రవారం రోజున మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో ప్రజా పాలన సభలో సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు అనంతరం రాజన్న మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీలో 26 తండాలు మూడు దళిత కాలనీలు మేజర్ గా జనాభాలో ఎస్సీ ఎస్టీలు అత్యధికంగా వెనుకబడిన తరగతులు రెక్కల కష్టం మీద ఆధారపడ్డ నిరుపేద కుటుంబాలు ఉన్నాయని గతంలో ఉపాధి హామీ పనులు చేసుకొని జీవనం గడిపేవారు మున్సిపాలిటీ అయిన తర్వాత పనులు లేక హైదరాబాద్ విజయవాడ చుట్టుపట్టు ప్రాంతాలకు పొట్ట చేత పట్టుకొని వలస పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ భరోసా వర్తింపజేసి జాతీయ ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి గణేష్ పి రాము రాజు వాడపల్లి చిన్నోడు సమ్మయ్య కృష్ణ ఊసు మల్లయ్య బానోతు రాములు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ-20 క్రికెట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్ నగర్ జనవరి24: హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న 18 వ రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ- 20 క్రికెట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ క్రీడ పోటీలను మాజీ ఎంపీ, ఏఐసీసీ సెక్రటరీ వి. హనుమంత్ రావుప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఈ క్రీడ పోటీల్లో శ్రీలంక,మలేషియా,దుబాయ్ తో పాటు 12 రాష్ట్రాల జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమం లో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి,ఎమ్మెల్సీ లు బాల్మూర్ వెంకట్,తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

– కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి




మద్దూరు, (జనవరి 24) : కొత్తపల్లి మండల పరిధిలోని తేదీ 01/01/ 2025 లోపు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసా య ధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్ పత్రము, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, రైతు భరోసా పత్రాన్ని క్లస్టర్ వ్యవసాయ అధికారికి ఇవ్వాలని సూచించారు. గతంలో రైతు బంధు పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు.

## సేవే లక్ష్యంగా..నవ లిమిటెడ్ అడుగులు

**రెవెన్యూ డివిజనల్ అధికారి మధు**
**నవ లిమిటెడ్ సహకారంతో రక్షిత మంచినీటి పథకం**
**నీటి సదుపాయం ఏర్పాటుతో గ్రామస్తులు నవ లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: పాల్వంచ నవ లిమిటెడ్ ద్వారా నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం నందు ఏర్పాటు చేసిన 26వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీవో డి.మధు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను అధిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామములో ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడారు. జనరల్ మేనేజర్ సి.యస్. ఆర్. ఎంజిఎం. ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఇదిలా ఉండగా మైలారం గ్రామస్తులు సురక్షిత మంచినీటి కేంద్రం కొరకు తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వారు వెంటనే ఈ సురక్షిత మంచినీటి కేంద్రం నిర్మాణం చేపట్టి మైలారం పం చాయ తీకి అప్పగించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.భావానీరెడ్డి, చీఫ్ లైజన్ ఆఫీసర్, ఎన్. సత్యనారాయణ, సి.యస్.ఆర్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

**చదువుతూనే అభివృద్ధి**
**క్రమశిక్షణతో ముందుకు పోతే ఫలితాలు**
**పాఠశాల హెచ్ఎం డాక్టర్ ప్రభుదయాల్**
**రామవరం పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం**




/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రభు దయాల్ బాలికా విద్య ఆవశ్యకతను గురించి వివరించారు. పట్టుదలతో ధైర్యంతో చదవాలని చదవే అన్నింటికి పరిష్కారం అని తెలిపారు. అనంతరం ప్రతిరోజు క్రమంగా పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థినులకు నూతన దుస్తులు జామెట్రీ బాక్సులు వారి తల్లులకు చీరలను ప్రోత్సాహంగా హెచ్ఎం ప్రభుదయాల్ అందజేశారు. బాలికలను చక్కగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు లక్ష్మీ, జ్యోతి, అనిత, ఇందిర విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సృష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలి

**సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం కావడం బాధాకరం**
**జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:సృష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలని మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం అవుతున్నాయనిజమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని "మస్జీద్ ఏ అక్సా"లో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి పాదాల చెంత స్వర్గం ఉందని పేర్కొన్నారు. జీవితాంతం తల్లిని భూజాల మీద మోసుకుని తిరిగి సేవ చేసిన ఆమె మనల్ని ప్రసవ వేదనలో అనుభవించిన చిన్న నొప్పి యొక్క ఋణాన్ని కూడా తీర్చుకోలేమని మన ఆయువు ఆరోగ్య ఐశ్వర్యాలు తల్లి తండ్రుల దీవేనలోనే ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఆయన బోధనలను ఆచరించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. సాటి మనిషి కష్టాలను దూరం చేయడంలో సమాజంలోని ప్రతి ఒక్కరితో మంచితనంతో నడుచుకుంటే జీవితంలో ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ అన్వర్, గౌస్, ఇమామ్ షరీఫ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలు అందించడంలో దిట్ట నవ లిమిటెడ్

**ఆ పరిశ్రమ ద్వారా సేవలు మరువలేనివి**
**ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**
**ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం**




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:పాల్వంచ నవ లిమిటెడ్ నిర్వహిస్తున్న సామాజిక కార్యకలా పాలలో భాగంగా టేకులపల్లి మండ లం పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తడికలపూడి నందు ప్రాథమికోనంత పాఠశాలకు కొత్తగా నిర్మించిన ప్రహరీ గోడ వాష్ రూమ్స్ ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు.జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శ్రీహరి రెడ్డి, ఎన్.ప్రసాద్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, సివిల్ ఇంజనీర్ ఎన్.శ్రీనివాసరావు, అశోక్, కృష్ణారావు, ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్యపాత్ర పోషించాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు





తేదీ, జనవరి 24, 2025నిర్మల్: జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో సంస్కృతిక ప్రదర్శనల్లో భాగస్వామ్యమైన కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా నిర్మల్ ఉత్సవాలు వివిధ సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న అందరిని కలెక్టర్ అభిలాష్ అభినవ్, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఈవో రామారావు లతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో కవులు, కళాకారులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ నిర్మల్ ఉత్సవాలను కేంద్రంగా చేసుకొని జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగస్వామ్యమైనఎందుకు మీరందరిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రెట్టించిన ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.పలువురు కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వినూత్నంగా నిర్మల్ ఉత్సవాలను నిర్వహించిందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో చేపట్టబోవు కార్యక్రమాలలో తాము పాలుపంచుకుంటామని తెలిపారు. నిర్మల్ ఉత్సవాల అనుభవాలను అధికారులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డివో విజయలక్ష్మి, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్యాన్స్ మాస్టర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## "వేల గొంతులు లక్ష డప్పుల" మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం : బీసీ నేత దరువు అంజన్న

**మూడు దశాబ్దాలుగా అలుపెరుగని ఉద్యమాలు నిర్మించిన మందకృష్ణ మాదిగ పోరాటం చిరస్మరణీయం**
**మేకల నరసింహ మాదిగ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు**
**ఫిబ్రవరి 7న మాదిగల పోరాటానికి సంఘీభావంగా బీసీలు అణగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు తరలాలి**



కుత్బుల్లాపూర్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు ఇందూరం తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన, గాజులరామారం మాదిగ బస్తీ లలో తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి కవులు, కళాకారులు, మేధావుల,ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న, రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మేకల నరసింహ మాదిగ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు, లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలు ఉపకులాల, మేధావులు సంపండ వర్గాల ప్రజలు పోరాటానికి సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు రావాలని దరువు అంజన్న అన్నారు.

అదేవిధంగా మేకల నరసింహ మాట్లాడుతూ. న్యాయమైన పోరాటానికి సమాజం మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మనమీద ఉన్నదని, అందుకోసం మనం కూడా దండోరా పోరాటానికి సంఘీభావంగా సంకకు డప్పు వేసుకొని తం ్లాలని బీసీ, ఎస్సీ, యస్ టి, మైనార్టీలకు కోరారు.ఈకార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మేడ్చల్ జిల్లా ఎం జె ఎఫ్ కన్వీనర్, జోగు వెంకట్, దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్ బుదల విజయ్ భాస్కర్ మాదిగ దుండిగల్ దళిత సం ఘాల ఐక్య వేదిక చైర్మన్ దుద్దు రాహుల్ మాదిగ,మంచింటి ఆంజనేయులు, సిలువేరు శ్రీనివాస్ మా దిగ, బూరు రవి మాదిగ, మేకల నర్సింహ్, రసమళ్ళ యాదగిరి మాదిగ, ముత్యపగా లక్ష్మణ్, ము త్యపగా శ్రీశైలం మాదిగ, తలారి చైతన్య మాదిగ, తోకల చిరంజీవి, సిరిపెల్లి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు.. ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు

హైదరాబాద్:జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.నోటి సమస్యలకు.జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.వెన్ను నొప్పికి.ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.నిద్రలేమి సమస్యకు.రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది.



## చేసిన పాపాలన్నీ చేసేసి.. రాజీనామా ప్రకటిస్తే ఎలా.. విజయసాయి రెడ్డిపై సోమిరెడ్డి ఫైర్



అమరావతి : విజయసాయి రెడ్డి పాపాలన్నీ చేసేసి ఇప్పుడు రాజీనామాతో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటి ంచడం విచిత్రంగా ఉందని టీడీపీ నేత సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. సేద్యం చేస్తానం టున్నావ్.. దోచేసిన నల్ల డబ్బుతో చేస్తావా ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పుడు నువ్వు సేద్యంలో దిగితే రాష్ట్రా నికి జరిగిన నష్టాన్ని ఎవరు పూడుస్తారని నిలదీశారు.2004 నుంచి 2009 వరకు అప్పటి సీఎం కుమారుడిని ముందు పెట్టి ఏ2గా సకల పాపాలు చేశావని విజయసాయిరెడ్డిపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. గత ఐదేళ్లూ అరాచక పాలనకు, దోపిడీకి రైట్ హ్యాండ్‌గా నిలిచి ఏ2 స్థానాన్ని కొనసాగించావని అన్నారు.

పాపాలన్నీ చేసేసి ఇప్పుడు రాజీనామా చేస్తానంటే పరిహారం జరిగేదెట్లా అని ప్రశ్నించారు. అప్పుడు దోచుకున్న రూ.43 వేల కోట్లతో పాటు మొన్న ఐదేళ్లలో జగన్‌తో కలిసి దోచేసిన రూ.లక్ష కోట్ల ప్రజల సొత్తును ముందు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.దోచేసిన మొత్తం పాపపు సొత్తు ఎక్కడుందో చెప్పు.. అప్పుడైనా నిన్ను భగవంతుడు క్షమించే అవకాశం ఉందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మొత్తంగా చూస్తే చేసిన పాపాలకు సంబంధించిన కేసుల భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అంతేనా లేక నీతో పాటు నీ అల్లుడి కంపెనీ అరబిందోను కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఈ రాజీనామాల పరంపరం ఒక్క విజయసాయిరెడ్డితో ఆగేటట్టు కూడా లేదని.. రాత్రికో, రేపు రాత్రి లోపల మరో ఒకరిద్దరు సభ్యులు కూడా రాజీనామా చేసినా ఆశ్చర్యపోనక్కరలేదని అన్నారు.

## ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా..



హైదరాబాద్:రాష్ట్రంలో నడుస్తున్నది ఇంది రమ్మ రాజ్యం కాదు రాక్షస పాలన అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిర మ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం ప్రజా పాలనలోనే దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో సుమారు 1.2 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఆ తర్వాత 1.17 కోట్ల కుటుంబాల కులగణన సర్వే చేయించిందని.. ఈ వివరాలతో ఆయా పథకాలకు అర్హులను ఎంపిక చేయవచ్చని తెలిపారు. మళ్లీ కొత్తగా దరఖాస్తులు తీసుకోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇంతకుముందు చేసిన దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీశారు. కాలయాపన కోసమే కొత్త దరఖాస్తుల ప్రక్రియ మొదలుపెట్టారా అని కొప్పుల ఈశ్వర్ నిలదీశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా? కులగ ణన సర్వేకు రేషన్ కార్డులకు ఎందుకు ముడి ఎట్టారు? అని నిలదీశారు. నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి.. ఆదాయ పరిమితిని సడలి ంచారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని చెప్పారు. ఆన్ లైన్ లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా పాలన సమయంలోనూ దరఖాస్తులు చేశారని తెలిపారు. ఆ దరఖాస్తులు అన్నింటినీ చెత్తబుట్టలో వేశారని విమర్శించారు. ప్రజాపాలనలో 11లక్షల దరఖాస్తులు వస్తే ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు.రేషన్ కార్డుల విషయంలో బీఆర్ఎస్ ఈశ్వర్ మండిపడ్డారు.

# వి ఎన్ ఆర్ మిల్క్ సెంటర్ ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 24:**కోరుట్ల పట్టణం నందిచౌక్ ప్రాంతం లో వి ఎన్నార్ మిల్క్ సెంటర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ప్రారం భించారు ఈ కార్యక్రమం లోపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గం గాధర్ ,నయీమ్ ,వసీమ్ గోరెమియా, రిజవాన్ ,ఎంబేరి నాగభూషణం, మచ్చ కవిత ,నేమురి భూమయ్య ,సోగ్రాభి, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు మంజూరి జాబితాలలో అనారులకు చోటు అర్హులకు వేటు. పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా24 :**శుక్రవారం నాడు లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో చింత రాములు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ ( జెఏసి) చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 21వ తేదీ నుండి జరుగుతున్న గ్రామసభలు ఇందిరమ్మ ఇల్లులు రైతు భరోసా రేషన్ కార్డుల అసలైన పేద ప్రజల మరియు మధ్యతరగతి చిన్న కారు సన్న కారు రైతులను ముఖ్యంగా షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలనే ముందుగా లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అలాగే ఏజెన్సీలోకి వలస వచ్చిన గిరిజనేతరులకు ఇంది రమ్మ ఇల్లులు మంజూరు చేస్తే అధికారులే చట్ట ఉల్లంఘనకు పాల్పడుతున్నారని అన్నారు ప్రభుత్వం షెడ్యూల్ ఏరియా యాక్టును ఎందుకు ప పరిగణలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు . కొంతమంది సర్వే అధికారులు ఉద్యోగస్తుల కుటుంబాలకు రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు మరియు డాబాలు ఉన్న వ్యక్తులను భూములు ఉన్న భూస్వాములకు లబ్ధిదారుల పేర్ల జాబితాలలో వచ్చాయని ఆరోపించారు.అర్హులైన లబ్దిదారులను జాబితాలలో నమోదు చేయలేదని అందుమూలముగా జిల్లాలో జరుగుతున్న గ్రామసభలను వ్యతిరేకిస్తూ గ్రామ సభలను బహిష్కరిస్తూ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అడిగే ప్రశాంత్ మాజీ సర్పంచ్ లోతు వాగు మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకి చింత రాములు పాల్గొన్నారు

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్, పాల్వంచ ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29 వరకు పొడగింపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24** :పాల్వంచ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ 2024-25 ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29వ తేదీ వరకు పొడిగించబడినట్లు స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ. ఐ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు.అడ్మిషన్స్ పొందుటకు ఇదే చివరి అవకాశమని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఏప్రిల్ చివరి వారం నుండి నిర్వహిం చబడే వార్షిక పరీక్షలకు తమ సెంటర్ నందు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పి సి పి క్లాసులు నిర్వహించ బడుతున్నాయని అడ్మిషన్స్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరినారు. మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని తెలియజేసినారుజి భాస్కరరావు ఏ ఐ కోఆర్డినేటర్ స్టార్ చిల్డ్రన్ హై స్కూల్,పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# భద్రాచలం నూతన ఏఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

## జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24:**భద్రాచలం నూతన ఎస్పీగా విచ్చేసిన విక్రాంత్ కుమార్ సింగ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన, జీవి రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువతో ఘనంగా సత్కరించి ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వారా నిర్వహించినటువంటి కాంపిటీషన్స్ గురించి మాట్లాడుకోవడం జరిగింది, మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ గురించి జామాయిల్ తోటలో నర్సరీలో దినసరి కూలీగా పనిచేస్తూ ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించిన విషయాల గురించి ఏ ఎస్ పి కి తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ అసోసియేషన్ సభ్యులను మరియు జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని అభినందించడంతోపాటు క్రీడా పరమైనటువంటి ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ జిల్లా కోశా ధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) పాల్గొనడం జరిగింది.

# యన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు రూ.5 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణం



## సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు

**మఠంపల్లి:జనవరి 24** :సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో యాతవాకిళ్ళ గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో యన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఆ నిధులతో గ్రామంలో అంగన్వాడి సెంటర్ నుండి కోనేటి శ్రీను ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం ఇట్టి పనులను శుక్రవారం హుజూర్ నగర్ యోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు, యాతవాకిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం వీరా యాదవ్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కుక్కల చిన్న సైదులు, కోనేటి శ్రీను, కడప శ్రీరాములు, కడప బాల యేసు ,పాత కోటి గోపి, కుక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాల వేడుకలు ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

## మగవారి కన్నా ఆడవారు అన్ని రంగాల్లో ముందుండాలి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి జేఎం స్వర్ణ లత లెనినా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24:**కొత్తగూడెం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి.జాతీయ బాలికల దినోత్సవం ని పురస్కరించుకొని పి జి ఎస్ డబ్ల్యు ఆర్ జెసి నవభారత్ లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఎల్ ఎస్ ఏ సెక్రెటరీ భానుమతి పిల్లలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలు లేనిదే సమాజం లేదని అలాగే మగవారు కన్న ఆడవారు అన్ని రంగాల్లో ముం దంజలో ఉంటున్నారని తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి జేఎం స్వర్ణ లత లెనిన మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివహాలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు ఐసిడిఎస్ సీడీపీవో లక్ష్మీ ప్రసన్న విద్యార్థులకు బాలిక దినోత్సవ శభాకాంక్షలు తెలిపి బాలల చట్టాలను బాలల అక్రమ రవాణా, హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మిథిలా మాట్లాడుతు బాలికల విద్య మహిళా సమానత్వ మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు వుండాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ సభ్యులు నిరంజన్.ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, దీప, సుధతి, కవిత. మాధవి,రత్న కుమారి,అశోక మాలతి., సి డబ్ల్యు సి మెంబర్ సాధిక్ పాషా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి వారి సిబ్బంది మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సంతోష రూప జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితి, ఎస్ ఎఫ్ ఎల్ స్వాతి, అకౌంటెంట్ ప్రియాంక, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభ శ్రీ, రాజమని, సునీత, శారద, వెంకట లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24** :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచిం చారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 82 కేజీల గంజాయి పట్టివేత కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు

## ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయి. ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24** :భద్రాచలం ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకుపట్టుబ డుతున్నారు. శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితేఒరిస్సా మల్కాన్గిరి జి ల్లా నుంచి కేరళకు అక్రమంగాతరలివెలుతున్న గంజాయినిఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్పోస్టు వద్ద పట్టుకున్నారు. కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు.ఈ విషయాన్ని పనిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బ యటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బ కోద్దీన్, అభ్దల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్లకు అప్పగించారు. పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్ వెంకట్,హరిష్, విజయ్లు ఉన్నారు.గంజాయిని పట్టుకున్న టీమ్ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్రెడ్డి, ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

# నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో

## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా దేశంలోని బాలికలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24** :కొత్తగూడెం మాట్లాడుతూ మనుషలలో మానవత్వం అంతమైపోతున్నది అనే దానికి ప్రత్యక్షంగా హైదరాబాద్ లోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మహిళను చంపి ముక్క లుగా కోసి వేడి నీళ్లలో ఉడకబెట్టి ఎండబెట్టి పొడిచేసి చెరువులో కలిపిన దుర్మార్గుడు నరరూప రాక్షసుడు యమలోకంలో కంటే కూడా భయంకరంగా భార్యను చంపి హేయమైన చర్యకు పాల్పడిన గురుమూర్తి అనే దుర్మార్గుడ్ని నరరూప రాక్షసుడ్ని కఠినంగా శిక్షించాలని ఎన్కౌంటర్ చేసి సమాజంలో ఒక మెసేజ్ ని ఇవ్వాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎన్ని చట్టాలు వచ్చినా మానవత్వం లేకుండా ప్రవర్తించటం దారుణమని అన్నారు

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్:** స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు.

# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

**అమరావతి:** దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజూ చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు. గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్ట్‌లన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు. తన కుమారుడిని ప్రమోట్ చేసుకునేందుకు దావోస్ తీసుకెళ్లారు తప్ప...పెట్టుబడులు సాధించడానికి కాదన్నారు.

## తడ్కల్ లో రస భాసగా సాగిన ప్రజా పాలన గ్రామసభ

### ప్రజా పాలన గ్రామసభలో ఇరు పార్టీల లీడర్ల నువ్వా నేనా



**సంగారెడ్డి,కంగ్టి,జనవరి 24** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని స్థానిక గ్రామ సచివాలయంలో ప్రజా పాలన గ్రామసభను శుక్రవారం నిర్వహించారు.ప్రజా పాలన గ్రామ సభ పంచాయతీ ప్రత్యేక అధికారి విజయ భాస్కర్,అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్, మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని అన్నారు .తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామసభలు నిర్వహిస్తుందని అన్నారు.అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గ్రామ సభ ద్వారా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు,పెద్ద మల్లారెడ్డి, కోటగిరి మనోహర్,తటి వీరేశం,కోట ఆంజనేయులు,పండరి నాథరావు,గుర్రపు సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేతవోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేల గొంతులు లక్ష డబ్బులు సన్నాహ సమావేశం మరియు భారీ ర్యాలీ

**ఫిబ్రవరి 7న భారీ ఎత్తున తరలిరావాలి**

**30 సంవత్సరాల కల నెరవేరుతున్న ఆకాంక్ష**



**చిలుకూరు : జనవరి 24 :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగనున్న వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి గ్రామం నుండి భారీ ఎత్తున తల్లి రావాలని, భారీ ఎత్తున ర్యాలీతో సన్నాహ సమావేశం నిర్వహించడం జరిగింది. డప్పు వాయిద్యాలతో గ్రామంలోని ఇందిరా కాలనీ, లక్ష్మీపురం బజార్, పాత ఊరి బజార్, మసీదు రోడ్, కెసిఆర్ కాలనీలలో మాదిగ సోదరులు బజారులలో ఇంటింటికి వెళ్లి ఫిబ్రవరి 7న తరలిరావాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ నుండి నేటి వరకు 30 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు, అనేక ఆటుపోటులు ఉద్యమం యొక్క ఆకాంక్షలు నెరవేరు సమయం ఆసన్నమైనదని, అత్యున్నతమైనటువంటి సుప్రీంకోర్టు కూడా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తుది తీర్పులు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతరేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని, ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఎలాంటి నోటిఫికేషన్లైన ఇవ్వాలని, తొలితగతిన ఎస్సీ వర్గీకరణ చేసి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గుండెపంగు వరకుమార్, నెమ్మాది వెంకటేశ్వర్లు, రేమిడాల ఆనందరావు, నెమ్మాది నాగరాజు, రెమిడీయాల సైదులు, నెమ్మది సతీష్, నెమ్మది నరేష్, వంగూరి రమేష్, నెమ్మది మహేష్,నెమ్మాది ప్రభు, చిన్నపంగు యాదగిరి,వంగూరి నవీన్, రెమిడాల నవీన్, రెమిడాల జీవ, నెమ్మది దానియేలు, రెమిడాల విజయ్, రాంపంగు రాజీవ్, గుండెపంగు సతీష్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారు శుద్ధితో వరి పంటలో ఉల్లికోడు నివారణ



**పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 24** ప్రస్తుత రబీ సీజన్లో చాలా ఆలస్యంగా వరి నాట్లు పడుతున్నందున ఉల్లి కోడు, కాండం తోలుచు పురుగులు ఆశించే అవకాశం ఉంది అని ఉల్లికోడును ఒకసారి వచ్చిన తర్వాత నివారణ చర్యలు చేపట్టినా సరే ఫలితం ఉండదని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు పాచిపెంట మండలం కోర్టు వలస గ్రామంలో వరి నారు మడులను పరిశీలించిన అనంతరం రైతులకు నారు శుద్ధి విధానాన్ని వివరించారు ప్రధాన పొలంలో సుమారుగా 30 రోజులపాటు పురుగులు ఆశించకుండా ఉండాలంటే నారుమడి యాజమాన్యం తప్పనిసరి అని నారు తీసే పది రోజులు ముందు కార్బో ఫిరాన్ 3జి గుళికలు వేసుకోవాలని నారు తీసిన పిదప నారుమడి వద్దే చిన్న మడిలా తయారు చేసుకుని అడుగున తార్పాలిన్ వేసుకుని అందులో నీరు నింపి ఒక ఎకరా నారుమడికి 100 మిల్లీలీటర్ల క్లోరిపైరిఫాస్ వేసి రెండు గంటల తర్వాత తీసి నాటుకుంటే ప్రధాన పొలంలో 30 రోజుల వరకు పంటకు పురుగులు ఆశించకుండా ఉంటాయని తెలిపారు ఉల్లి కోడు ఆశించకుండా ముందుగానే ఎకరానికి 10 కిలోల కార్బోఫిరాన్ 3జీ గుళికలను చల్లుకోవాలని సూచించారు గ్రామ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం కొరకు దరఖాస్తుచేసుకోగలరు

### ఓదెల వ్యవసాయ అధికారి భాస్కర్



**ఓదెల : జనవరి 24** :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కొరకు, తేది 2025 జనవరి 1 వరకు కొత్త గా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతు సోదరులు,పట్టాదారు పాసు పుస్తకం కాపి జీరాక్స్ ,ఆధార్ కార్డు , బ్యాంక్ సేవింగ్స్ ఖాతా, పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారం తో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు.ఓదెల మండలం లో మొత్తం 880 కొత్తగా పట్ట పాసు పుస్తకాలు జారీ అయిన జాబితా వచ్చింది అని తెలిపారు. గత సీజన్ లో రైతు భరోసా పథకం లబ్ధి పొందిన రైతు సోదరులు ఏమైనా మార్పులు చేసుకోవాలనుకుంటే వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలి అని అన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

హైదరాబాద్: టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు.
తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు.

## విజయవంతంగా గ్రామ సభలు

### ఓర్వలేకనే ప్రతి పక్షాల రాద్ధాంతం

**పదేళ్ళు పైసా పని చేయనోళ్ళు నీతులు మాట్లాడుతుర్రు**

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు**



**గుర్రంపోడు : జనవరి24,**
:గుర్రంపోడు మండల వ్యాప్తంగా గ్రామ సభలు విజయ వంతం అయ్యాయని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నా రు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేసిందని,అది చూసి ఓర్వలేకనే ప్రతి పక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. పదేళ్ళు పైసా పని చేయని నాయకులు రేషన్ కార్డులు,ఇండ్ల గురించి మాట్లాడుతున్నారని,ప్రజలు ఓడించి పక్కన బెట్టినా వారి తీరు మారట్లేదని ఆయన ఎద్దేవా చేశారు.ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులందరికీ విడతల వారీగా సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన అన్నారు.

## అధికార పార్టీ అండ తో గ్రామపంచాయతీ బోరు వాడుకుంటున్న నాయకులు

**తలకొండపల్లి : జనవరి 24,**
తలకొండపల్లి మండలం చుక్కాపూర్, గ్రామపంచాయతీ యడవల్లి గ్రామం లో వున్న బోరుని రెండు గ్రామాలకి త్రాగడానికి వాడుకుంటారు. కానీ కొంతమంది నాయకులు తమ సొంత అవసరాల కోసం వాడుకుం టున్నారు.ఈ విషయం పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

## నారు శుద్ధితో వరి పంటలో ఉల్లికోడు నివారణ



**పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 24** ప్రస్తుత రబీ సీజన్లో చాలా ఆలస్యంగా వరి నాట్లు పడుతున్నందున ఉల్లి కోడు, కాండం తోలుచు పురుగులు ఆశించే అవకాశం ఉంది అని ఉల్లికోడును ఒకసారి వచ్చిన తర్వాత నివారణ చర్యలు చేపట్టినా సరే ఫలితం ఉండదని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు పాచిపెంట మండలం కోర్టు వలస గ్రామంలో వరి నారు మడులను పరిశీలించిన అనంతరం రైతులకు నారు శుద్ధి విధానాన్ని వివరించారు ప్రధాన పొలంలో సుమారుగా 30 రోజులపాటు పురుగులు ఆశించకుండా ఉండాలంటే నారుమడి యాజమాన్యం తప్పనిసరి అని నారు తీసే పది రోజులు ముందు కార్బో ఫిరాన్ 3జి గుళికలు వేసుకోవాలని నారు తీసిన పిదప నారుమడి వద్దే చిన్న మడిలా తయారు చేసుకుని అడుగున తార్పాలిన్ వేసుకుని అందులో నీరు నింపి ఒక ఎకరా నారుమడికి 100 మిల్లీలీటర్ల క్లోరిపైరిఫాస్ వేసి రెండు గంటల తర్వాత తీసి నాటుకుంటే ప్రధాన పొలంలో 30 రోజుల వరకు పంటకు పురుగులు ఆశించకుండా ఉంటాయని తెలిపారు ఉల్లి కోడు ఆశించకుండా ముందుగానే ఎకరానికి 10 కిలోల కార్బోఫిరాన్ 3జీ గుళికలను చల్లుకోవాలని సూచించారు గ్రామ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :డిసెంబర్ 24, :**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు " దేశ అభివృద్ధిపై విద్యార్థుల పాత్ర" అనే అంశం పైన శుక్రవారం రోజున వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా మీడియా కన్వీనర్ నామని రాజలింగు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో దేశభక్తి పెంపొందించే విధంగా తమ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యార్థులకు దేశ అభివృద్ధిపై, రాజ్యాంగంపై, చట్టాలపై అవగాహన తప్పకుండా ఉండాలని అన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం .మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆధ్వర్యంలో విద్యార్థులకు మేధస్సు పెంచే విధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు అనసూర్య, శ్రీలత, కవిత, సంతోష్, సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షులు ఓం ప్రకాష్,ఉపాధ్యక్షులు హరీష్ పాల్గొన్నారు.

## కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట: 24 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన ఉంటుందని, విద్యార్థుల్లో లక్ష్యాలను నిర్ణయించుకునేందుకు తోడ్పడుతుందని, విద్యార్థులు ఇంతే ఉత్సాహంతో భవిష్యత్తులో ఉన్నంత స్థాయికి ఎదగాలని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో 10 జిపిఏ సాధించేలా విద్యార్థులు పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు జయప్రకాష్, రమేష్, అశోక్, శ్రీనివాస్, జావిద్ అలీ, నాగమణి, శ్రీదేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నమ్మి ఓటేస్తే నట్టేటా ముంచారు



**అనంతగిరి:జనవరి 24, :**కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని మండల పరిధిలోని యసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాకు చెందిన గుగులోతు సైది మీడియా ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా వెలువరించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేకపోవడంతో ప్రభుత్వంపై, స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదరికంలో నివసించేందుకు ఇల్లు లేక రేకుల షెడ్డులో రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా విషయం తెలిసిన కూడా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక కాంగ్రెస్ నాయకులు కనికరించకపోవడం చాలా దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీపై వీరాభిమానిగా మా కుటుంబం గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమానికి నోచుకోకుండా అనేక అవమానాలకు గురయ్యామనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకి న్యాయం జరుగుతుందని గంపెడాశలతో ఎదురుచూసిన నిరాశే ఎదురైందని ఆమె వాపోయారు.ప్రజాపాలన దరఖాస్తులు తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకొని ఆన్లైన్లో వచ్చినప్పటికీ కొందరు కావాలని తనకు ఇల్లు మంజూరు కాకుండా చేశారన్నారు.పేదరికంలో రేకుల షెడ్డులో జీవనం గడుపుతున్న నాకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడినిందితుల పట్టివేత



**కొమరం ఆసిఫాబాద్ :జనవరి 24**
:కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ,డీవీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ మండలలో వివిధ గ్రామాల్లో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం మేరకు ఈరోజు టాస్కోఫర్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఆసిఫాబాద్ మండలం లోని రహపల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న 1). లోకండి. అత్మారం, (తండ్రి )పోచయ్య( గ్రామం) బుర్గూడ 2). చప్రే. ప్రసాద్ (తండ్రి )బాపు గ్రామం బుర్గూడ 3). జనగామ.మహేష్ (తండ్రి) సాంబయ్య( గ్రామం )రాజుర వారిని పట్టుకోని, విచారించగా ఇక్కడ ఏడుగురాము ఆడుతున్నము అని పోలిస్ వారిని చూసి ఇక్కడి నుండి నలుగురు పారిపోయిన వారి వివరాలు 4). శ్రీను( గ్రామం) బూరుగూడ 5). లోనరే. సతీష్, బీసీ కాలనీ, బూర్గూడ 6). బోయిరే. రాజేందర్ (తండ్రి )గణ గ్రామం,రాజురా 7). గాజుల.జలపతి( తండ్రి) సాంబయ్య ,గ్రామం బుర్గూడా ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 3800/- రూపాయల నగదు అలాగే నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక మోటర్ బైక్ ని స్వాధీనం చేసుకొని ఆసిఫాబాద్ పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సి ఐ రాణా ప్రతాప్ తెలిపారు. అనంతరం టాస్కోఫర్స్ సిఐ రానా ప్రతాప్ మాట్లాడుతూ.ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు.పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని,టాస్క్ ఫోర్స్ సి ఐ రాణా ప్రతాప్ తెలియచేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న వారు సి ఐ . రాణా ప్రతాప్, పిసిలు మధూ, రమేష్ సంజీవ్, దేవేందర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేకఅధికారి పి. సత్యనారాయణ అధ్యక్షతనజరిగినప్రజాపాలన గ్రామసభ



**సిర్పూర్ టౌన్:జనవరి 24** కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కబీర్" కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యా లయ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు



గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో వ్యవసాయఅధికారి గ్రీష్,గ్రామపంచాయతీ సెక్రెటరీ తిరుపతి, రెవెన్యూ అధికారులతో కలిసి మండల ప్రతేక్యధి కారి ఎంపీడీవో పి.సత్యనారాయణ మాట్లాడుతూ!1591 ఇంది రమ్మ ఇండ్లు,244 నూతన రేషన్ కార్డు లు,పాత రేషన్ కార్డులో 341 కుటుంబసభ్యుల నమోదు,94ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,22 48 రైతు భరోసా అర్హులజాబితాను ప్రజాపాలన గ్రామసభలోచదివివినిపించారు. ఇవే కాకుండా ఈరోజు జరిగిన ప్రజా పాలన గ్రామసభలో 251 ఇందిరమ్మ ఇండ్లు,18 రైతుభరోసా,339 నూతన రేషన్ కార్డులు,పాత రేషన్ కార్డులో 204 కుటుంబసభ్యుల నమోదు,122 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,18 రైతు భరోసా దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలను అర్హులైనవారికి అందించడం కొరకే ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,వ్యవసాయ శాఖాఅదికారులు,పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బం ది,తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లండ్‌తో రెండో టీ20.. టీమిండియాలోకి రాక్షసుడి రీఎంట్రీ


భారత జట్టు బౌలింగ్ భారాన్ని ఏళ్లుగా భుజాలపై మోస్తున్న బౌలర్. బరిలోకి దిగితే ప్రత్యర్థి జట్టు బ్యాటింగ్ యూనిట్‌ను కకావికలం చేసే పేస్ పిచ్చోడతను. అవతలి జట్టు మీద రాక్షసుడిలా పడి రిజల్ట్‌ను తారుమారు చేయగల సిద్ధహస్తుడు. బుల్లెట్ పేస్, మాయ చేసే స్వింగ్, గురి తప్పని లైన్ అండ్ లెంగ్త్‌తో అపోజిషన్ టీమ్‌ను షేక్ చేసే ఆ పేస్ యోధుడు గాయం కారణంగా కొన్నాళ్లుగా టీమిండియాకు దూరంగా ఉంటున్నాడు. అలాంటోడు రికవరీ తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. ఇక ఇంగ్లండ్‌కు దబిడిదిబిడి ఖాయం.

యుద్ధానికి సిద్ధం!ఏస్ పేసర్ మహ్మద్ షమి కమ్‌బ్యాక్ కోసం రెడీ అవుతున్నాడు. వన్డే వరల్డ్ కప్-2023 తర్వాత గాయం కారణంగా భారత జట్టుకు దూరమయ్యాడు షమి. దాదాపుగా రెండేళ్లు టీమ్‌కు దూరంగా ఉన్న స్టార్ పేసర్ ఎట్టకేలకు కోలుకున్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్ కోసం భారత జట్టుతో



జాయిన్ అయ్యాడు. అయితే ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో అతడ్ని ఆడించలేదు. దీంతో అతడు ఇంకా కోలుకోలేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే షమి ఫుల్ ఫిట్‌గా ఉన్నాడని.. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగే రెండో వన్డేలో అతడు బరిలోకి దిగడం ఖాయమని క్రికెట్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది.చెపాక్‌లో ఇతర భారత ఆటగాళ్లతో కలసి షమి ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సహచరులతో కలసి రన్నింగ్, ఫీల్డింగ్ డ్రిల్స్ చేసిన ఏస్ పేసర్.. ఆ తర్వాత పలు ఓవర్లు బౌలింగ్ చేశాడు. నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చుతూ కనిపించాడు. కంటిన్యూస్‌గా స్పెల్స్ వేశాడు. దీంతో గంభీర్ అతడ్ని పక్కాగా సిద్ధం చేస్తున్నాడని అంటున్నారు. రెండో వన్డేలో ఇంగ్లండ్‌పై పేస్ పిచ్చోడు రెచ్చిపోవడం ఖాయమని వినిపిస్తోంది. అయితే స్పిన్‌కు అనుకూలించే చెపాక్ వికెట్ మీద తొలి వన్డేలో రాణించిన అర్ష్‌దీప్‌ను కాదని షమీకి చోటు ఇస్తారా? లేదా ఇతర స్పిన్నర్‌ను తీసేసి అతడ్ని జట్టులోకి తీసుకుంటారా? అనేది చూడాలి. షమీని ఇప్పుడైనా ఆడిస్తారా? లేదా మొదటి వన్డే మాదిరిగా హ్యాండ్ ఇస్తారా? అని నెటిజన్స్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# అన్నీ వాళ్లకు చెప్పి చేయాలా.. రిషబ్ పంత్ సీరియస్



ఆస్ట్రేలియా టూర్ తర్వాత భారత జట్టును పలు వివాదాలు కమ్మేశాయి. డ్రెస్సింగ్ రూమ్ కాంట్రవర్సీతో పాటు కెప్టెన్సీ మార్పు లాంటి పలు అంశాలు టీమిండియా ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్ గురించి అందరూ చర్చించుకునేలా చేశాయి. తాజాగా ఈ అంశంపై పించ్ హిట్టర్ రిషబ్ పంత్ స్పందించాడు.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగిసినప్పటి నుంచి భారత జట్టును పలు వివాదాలు పట్టి పీడిస్తున్నాయి. డ్రెస్సింగ్ రూమ్ కాంట్రవర్సీతో పాటు సారథ్య మార్పు, సీనియర్ల రిటైర్మెంట్ లాంటి అంశాలపై సోషల్ మీడియాలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. ఆట కంటే వివాదాల మీద ఎక్కువగా డిస్కషన్స్ కొనసాగుతున్నాయి. తాజాగా ఈ అంశం మీద టీమిండియా పించ్ హిట్టర్ రిషబ్ పంత్ రియాక్ట్ అయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏం మాట్లాడతామనేది ఆ జట్టు అంతర్గత విషయమని.. సంభాషించుకునే ప్రతి అంశాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నాడు.ప్రతిదీ చెప్పాలా?వచ్చే ఐపీఎల్‌లో లక్నో సూపర్ జియాంట్స్‌ను సారథిగా ముందుండి నడిపించనున్నాడు పంత్. మెగా ఆక్షన్‌లో రూ.27 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయిన పంత్.. అటు బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ ప్రూవ్ చేసుకోవాల్సి ఉంటుంది. క్యాష్ రిచ్ లీగ్‌కు మరో నెలన్నర కంటే ఎక్కువ సమయం లేదు. ఈ నేపథ్యంలో నెట్టింట వచ్చే ట్రోలింగ్, క్రిటిసిజమ్ వాటిపై పంత్ తాజాగా స్పందించాడు. టీమ్ మీటింగ్స్‌లో చాలా విషయాలు మాట్లాడుకుంటామని.. అయితే బరిలోకి దిగితే ప్రతి ప్లేయర్‌కు సారథిగా అండగా ఉంటానన్నాడు. ఆటగాళ్లను ట్రోలింగ్ నుంచి కాపాడాల్సిన అవసరం ఉందన్నాడు. ప్రతిదీ ప్లేయర్లతో చెప్పి చేయాల్సిన అవసరం లేదన్నాడు పంత్.పని మీదే ఫోకస్!డ్రెస్సింగ్ రూమ్ విషయాలు బయటకు రాకుండా చూడాల్సిన అవసరం ఉందంటూ ఇన్‌డైరెక్ట్‌గా టీమిండియా కాంట్రవర్సీని గుర్తుచేశాడు పంత్. ప్రతిదీ అందరికీ చెప్పి చేయాల్సిన అవసరం లేదంటూ విమర్శకులకు ఇచ్చిపడేశాడు. ప్లేయర్‌గా 200 శాతం తన బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నాడు. మ్యాచ్ కండీషన్స్‌కు తగ్గట్లు ఆడేందుకు ప్రయత్నిస్తానని.. టీమ్ విజయాల్లో తన భాగస్వామ్యం ఉందా? లేదా? అని చూసుకుంటూ ఉంటానని స్పష్టం చేశాడు స్టార్ బ్యాటర్. టీమిండియా కెప్టెన్సీ గురించి తాను ఆలోచించడం లేదన్నాడు. చేయాల్సిన పని మీదే ధ్యాస పెడతానని.. ఫలితం దానంతట అదే వస్తుందని వివరించాడు పంత్.

# టీమిండియాకు ఘోర అవమానం.. ఐసీసీ కావాలనే చేసిందా

టీమిండియాకు ఘోర అవమానం జరిగింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించే ర్యాంకులు, అవార్డులు, జట్లు.. ఇలా అన్నింటా టాప్‌లో ఉండే భారత్‌కు ఈసారి తీవ్ర అన్యాయం జరిగింది. ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో మెన్ ఇన్ బ్లూ నుంచి ఒక్క భారత ఆటగాడికీ చోటు దక్కలేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ లాంటి స్టార్లతో నిండిన టీమ్ నుంచి కనీసం ఒక్క ప్లేయర్‌కూ వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో బెర్త్ దక్కకపోవడం కొత్త చర్చకు దారితీసింది. 11 మందితో కూడిన ఈ టీమ్‌కు కెప్టెన్‌గా శ్రీలంక బ్యాటర్ చరిత్ అసలంక ఎంపికయ్యాడు.రీజన్ ఏంటి?టీ20ల్లో దూసుకెళ్తున్న భారత జట్టు ఇతర ఫార్మాట్లలో మునుపటి రేంజ్‌లో పెర్ఫార్మ్ చేయలేకపోతోంది. ముఖ్యంగా టెస్టుల్లో తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక వరుస పరాభవాలతో పరువు తీసుకుంటోంది. వన్డే పెర్ఫార్మెన్స్ చూసుకుంటే.. గతేడాది కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడింది



రోహిత్ సేన. వరల్డ్ కప్-2023 తర్వాత 50 ఓవర్ల మ్యాచ్‌లు ఎక్కువగా ఆడలేదు. భారత్ నుంచి ఒక్క ప్లేయర్‌కూ వన్డే ఫైనల్ ఎలెవన్‌లో బెర్త్ దక్కకపోవడానికి ఇదే రీజన్ అని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. గతేడాది ఆడినవి మూడు వన్డేలు.. ఆ మూడింటా లంక చేతుల్లో ఓటమిపాలైంది మెన్ ఇన్ బ్లూ.

ఆ జట్ల ఆటగాళ్లే ఎందుకు?వన్డే ఫైనల్ ఎలెవన్‌లో ఉపఖండం నుంచి ఏకంగా 10 మంది ఆటగాళ్లకు అవకాశం దక్కడం గమనార్హం. అందులో నలుగురు శ్రీలంక ప్లేయర్లు, ముగ్గురు పాకిస్థాన్ క్రికెటర్లు, ముగ్గురు ఆఫ్ఘానిస్థాన్ ఆటగాళ్లు, ఒక వెస్టిండీస్ ప్లేయర్ ఉన్నారు. ఇతర జట్ల కంటే లంక, పాక్, ఆఫ్ఘాన్ ఎక్కువగా వన్డే మ్యాచులు ఆడటంతో వాళ్లకు ఎక్కువగా ఐసీసీ టీమ్‌లో అవకాశం దక్కి ఉంటుందని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.ఐసీసీ వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ ఇదే..సయీమ్ అయూబ్ (పాకిస్థాన్), రెహ్మానుల్లా గుర్బాజ్ (ఆఫ్ఘానిస్థాన్), పథున్ నిస్సంక (శ్రీలంక), కుశాల్ మెండిస్ (శ్రీలంక), చరిత్ అసలంక (శ్రీలంక), షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ (వెస్టిండీస్), అజ్మతుల్లా ఒమర్జాయి (ఆఫ్ఘానిస్థాన్), వనిందు హసరంగ (శ్రీలంక), షహీన్ షా అఫ్రిదీ (పాకిస్థాన్), హారిస్ రౌఫ్, ఘజాన్‌ఫర్ (ఆఫ్ఘానిస్థాన్).

# పాత రోహిత్ జస్ట్ వచ్చి వెళ్లాడు.. ఇంకాసేపు ఉంటే మరణ మృదంగమే



క్లాస్ పర్మినెంట్’ అనే నానుడి క్రికెట్‌లో బాగా వినిపిస్తూ ఉంటుంది. ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, తిరిగి అందుకోవడం అనేది జెంటిల్మన్ గేమ్‌లో సామాన్యమైన విషయమే. అయితే కొందరు ప్లేయర్లు తిరిగి టచ్‌లోకి వచ్చేందుకు చాలా కాలం తీసుకుంటారు. ఎంత ప్రాక్టీస్ చేసినా అదృష్టం కలిసిరాకపోవడం, ఆత్మ విశ్వాసం లోపించడం లాంటి కారణాల వల్ల మునుపటి రేంజ్‌లో ఆకట్టుకోలేకపోతారు. అలాంటి టైమ్‌లో వాళ్ల టాలెంట్‌పై భరోసా ఉంచి ఆడిస్తుంటాయి టీమ్ మేనేజ్‌మెంట్స్. దీని వల్ల తక్కువ సమయంలోనే తిరిగి ఫామ్‌ను అందుకుంటుంటారు ఆటగాళ్లు. ఇప్పుడు భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇదే విధంగా రిథమ్‌ను అందుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. తాజాగా రంజీ ట్రోఫీలో వరుస సిక్సులతో అదరగొట్టాడతను.అటాక్.. అటాక్.. అటాక్!ఫామ్‌లోకి వచ్చేందుకు రంజీ బాట పట్టిన రోహిత్.. జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. 19 బంతుల్లో 3 పరుగులే చేసి అభిమానులను నిరాశకు గురిచేశాడు. దీంతో ఇక అతడి పనైపోయిందని, రెడ్ బాల్ క్రికెట్ నుంచి అతడు సన్యాసం తీసుకుంటే బెటర్ అనే విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో అదే మ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో రోహిత్ చెలరేగిపోయాడు. క్రీజులో ఉన్నంత సేపు భారీ షాట్లతో అలరించాడు. అటాకింగ్ మంత్రంతో బ్యాట్‌ను ఝుళిపించాడు. ఒకే ఓవర్‌లో బిగ్ సిక్స్‌తో పాటు మరో 2 బౌండరీలు బాదాడు హిట్‌మ్యాన్.పాత రోహిత్‌ను గుర్తుచేశాడు!యుద్ధ్‌వీర్ ఓవర్‌లో ఇంకో భారీ సిక్స్ కొట్టాడు రోహిత్. మరుసటి ఓవర్‌లో మరో సిక్స్ బాదాడు. మొత్తంగా 28 బంతులు ఆడిన హిట్‌మ్యాన్ 2 బౌండరీలు, 3 భారీ సిక్సుల సాయంతో 35 పరుగులు చేశాడు. స్ట్రయిట్ వికెట్ మీదుగా బౌలర్ తలపై నుంచి అతడు బాదిన సిక్స్ ఇన్నింగ్స్‌కు హైలైట్‌గా నిలిచింది. అలాగే ఫస్ట్ ఇన్నింగ్స్‌లో తనను ఔట్ చేసిన ఉమర్ బౌలింగ్‌లో తన ఫేవరెట్ పుల్ షాట్‌తో ఆకట్టుకున్నాడు రోహిత్. భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా బిగ్ షాట్స్‌తో కాసేపు పాత హిట్‌మ్యాన్ అలా వచ్చి వెళ్లాడు. అతడు గనుక మరో ఆరేడు ఓవర్లు ఆడి ఉంటే ఈజీగా ఇంకో 30 నుంచి 40 పరుగులు వచ్చేవి. పూర్తి ఫామ్‌ను అందుకోకపోయినా ఉన్న కొద్దిసేపు మెరుపులు మెరిపించాడు భారత సారథి. అతడు ఇదే రీతిలో ఆడుతూ ఫుల్ టచ్‌లోకి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# భారత్‌ను రెచ్చగొడుతున్న ఆర్చర్.. ఓవరాక్షన్ చేస్తే వాయించి వదులుతారు

టీమిండియాను రెచ్చగొడుతున్నాడు ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్. వదిలేది లేదంటూ వార్నింగ్ ఇస్తున్నాడు. మరి.. భారత బ్యాటర్లు వాయించి వదులుతారని తెలిసి కూడా అతడు ఎందుకు రెచ్చగొడుతున్నాడు? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..


ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ను గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది టీమిండియా. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ప్రత్యర్థి జట్టు సంధించిన 132 పరుగుల లక్ష్యాన్ని మరో 7 ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది సూర్య సేన. దీంతో 5 మ్యాచుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చెన్నైలోని చెపాక్ వేదికగా శనివారం జరగబోయే రెండో టీ20కి భారత్ సన్నద్ధమవుతోంది. ఈ తరుణంలో మన జట్టును రెచ్చగొడుతూ పలు వ్యాఖ్యలు చేశాడు ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్. అతడు ఏమన్నాడంటే..కాచుకోండి!మొదటి టీ20లో భారత బ్యాటర్లకు లక్ కలిసొచ్చిందని.. రెండో మ్యాచ్‌లో మాత్రం వారిని వదిలే ప్రసక్తే లేదంటూ వార్నింగ్ ఇచ్చాడు ఆర్చర్. చాలా బంతులు గాల్లోకి లేచాయని.. అయితే పలు మిస్ క్యాచ్‌లు జరగడం, మరికొన్ని బంతులు ఫీల్డర్లకు



దూరంగా గ్యాప్స్‌లో పడటంతో టీమిండియా బ్యాటర్లు సేఫ్ అయ్యారని ఆర్చర్ చెప్పాడు. ఒకవేళ క్యాచులన్నీ పట్టినా, ఫీల్డర్ల చేతుల్లో ఆ బంతులన్నీ వచ్చినా భారత టాప్, మిడిలార్డర్‌ను 40 పరుగులకే కట్టడి చేసేవారమని వ్యాఖ్యానించాడు. టీమిండియా బ్యాటర్లకు అదృష్టం బాగా కలిసొచ్చిందన్నాడు ఇంగ్లీష్ పేసర్. తొలి మ్యాచులో చేసిన తప్పులను రెండో టీ20లో రిపీట్ చేయబోమని స్పష్టం చేశాడు.

అదే దెబ్బతీసింది!‘ఉపఖండంలో ఆడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. భారత బ్యాటర్లు అటాకింగ్ అప్రోచ్‌తో ముందుకెళ్తున్నారు. దూకుడు మంత్రాన్ని జపిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్ మ్యాచ్‌లో మేం కొన్ని మంచి చాన్సులను చేజార్చుకున్నాం. అది మా విజయావకాశాలను దెబ్బతీసింది. మా బ్యాటింగ్ సమయంలో త్వరగా వికెట్లు కోల్పోవడం తీవ్ర నష్టం కలిగించింది. ప్రత్యర్థి చేజింగ్ టైమ్‌లో పవర్‌ప్లేలో వికెట్లు తీయకపోవడంతో మ్యాచ్‌పై పట్టు సాధించలేకపోయాం. అప్పుడు వికెట్లు తీసి ఉంటే మిడిల్ ఓవర్లలో గేమ్ ఇంకోలా ఉండేది. ఆ మ్యాచ్‌లో మేం చేసిన ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి. నెక్స్ట్ మ్యాచ్‌లో తప్పకుండా నెగ్గుతాం’ అని ఆర్చర్ చెప్పుకొచ్చాడు. కాగా, ఫస్ట్ టీ20లో 4 ఓవర్లు వేసిన ఈ ఇంగ్లీష్ స్పీడ్‌స్టర్ 21 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. అయితే ఆర్చర్ ఓవరాక్షన్‌పై నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. కావాలనే రెచ్చగొడుతున్నాడని.. భారత బ్యాటర్లు అతడ్ని వాయించి వదులుతారని కామెంట్స్ చేస్తున్నారు. రెచ్చగొడితే ఔట్ అవుతారనే స్ట్రాటజీతో ఇలా చేస్తున్నాడని.. కానీ మన బ్యాటర్లు అతడ్ని గట్టిగా బిగించడం ఖాయమని చెబుతున్నారు.

# డాలర్‌తోనే రూపాయికి కష్టాలు



డాలర్ మారకం రేటు పుంజుకోవడం వల్లే.. మన రూపాయి మారకం రేటు క్షీణిస్తోందని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు...డాలర్‌తోనే రూపాయికి కష్టాలు ఆర్‌బీఐ జోక్యం మంచిది కాదు: రాజన్‌దావోస్ (స్విట్జ ర్లాండ్): డాలర్ మారకం రేటు పుంజు కోవడం వల్లే.. మన రూపాయి మారకం రేటు క్షీణిస్తోందని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు డాలర్ మారకం రేటును మరింత పెంచుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోవడం ఏమాత్రం మంచిది కాదన్నారు. అలా చేస్తే మన ఎగుమతులూ దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డాలర్-రూపీ మారకం రేటులో మరీ తీవ్రమైన ఆటుపోట్లు ఏర్పడితే తప్ప ఆర్‌బీఐ జోక్యం చేసుకోవడం ఏమాత్రం మంచిది కాదని రాజన్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో సామాన్య ప్రజానీకంపై దృష్టి పెట్టండిరాజకీయంగా పటిష్ఠ స్థితిలో ఉన్న కేంద్రంలోని ఎన్‌డీఏ 3.0 ప్రభుత్వం రాబోయే కేంద్ర బడ్జెట్లో వృద్ధిని, ఉపా?ధి కల్పనను ఉత్తేజితం చేయగల, సంక్లిష్టమైన సంస్థాగత సంస్కరణలకు నడుం బిగించాలని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు సూచించారు. ఆర్థిక వ్యవస్థను సుస్థిర వృద్ధి బాటలో లక్ష్యం కావాలన్నారు.

# గాయంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్ నుంచి తప్పుకున్న జోకోవిచ్..

మెల్‌బోర్న్: నోవాక్ జోకోవిచ్ అనూహ్య రీతిలో ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి తప్పుకున్నాడు. అలెగ్జాండర్ జ్వెరేవ్‌తో సెమీస్ మ్యాచ్ ఆడుతున్న సమయలో అతను గాయపడ్డాడు. ఆ మ్యాచ్‌లో తొలి సెట్‌ను 7-6 స్కోరుతో జ్వెరేవ్ గెలుచుకున్న సమయంలో జోకోవిచ్‌కు గాయం తీవ్రమైంది. దీంతో ఆట నుంచి తప్పుకున్నాడు. జ్వెరేవ్ ఫైనల్లోకి ప్రవేశించాడు. వాస్తవానికి 11వ సారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకునే అవకాశాన్ని జోకోవిచ్ కోల్పోయాడు. మంగళవారం కార్లోస్ అల్కరాజ్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ సమయంలో తన ఎడమ కాలికి అతను టేపు వేసుకున్నాడు. ఇవాళ ఫస్ట్ సెట్ పాయింట్ వద్ద నెట్ కావడంతో.. జోకోవిచ్ నెట్ వద్దకు వెళ్లి జ్వెరేవ్‌తో హ్యాండ్స్ షేక్ చేశాడు. మైదానం నుంచి వెళ్లిపోతూ ప్రేక్షకుల దిశగా థంప్స్ అప్ చూపిస్తూ వెళ్లిపోయాడు.మరోవైపు రాడ్ లేవర్ ఎరినాలో ప్రేక్షకులు మాత్రం అరుపులతో జోకోవిచ్‌ను ఆటపట్టించారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసు.. నిందితుడి పోలీస్ కస్టడీ పొడిగింపు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించారు. షెహజాద్ పోలీస్ కస్టడీ శుక్రవారంతో ముగియడంతో బాంద్రా పోలీసులు అతడిని ముంబై కోర్టు ప్రవేశపెట్టారు. నిందితుడి నుంచి మరిన్ని రాబట్టాల్సి ఉందని, కాబట్టి అతడి కస్టడీని మరో వారం రోజులు పొడిగించాలని కోరారు.
దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. ఈ నెల 29 వరకు నిందితుడి పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు పేర్కొన్నది. కాగా ఈ నెల 16న బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫ్ ఇస్లాం సెహజాద్ దొంగతనం కోసం బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లో చొరబడ్డాడు. అదిచూసి సైఫ్ అలీఖాన్ అతడిని పట్టుకోగా చేతిలో ఉన్న కత్తితో



అతడిపై దాడి చేశాడు. ఈ ఘటనలో సైఫ్ ఛాతీలో, వీపులో కత్తిగాట్లు పడ్డాయి. దాంతో సైఫ్ అతడిని విడిచిపెట్టాడు. అనంతరం కుటుంబసభ్యులు సైఫ్ అలీఖాన్‌ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ముందుగా వారం రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఆ పోలీస్ కస్టడీ నేటితో ముగియడంతో పొడిగింపు కోరుతూ ఇవాళ మరోసారి కోర్టులో హాజరుపర్చారు. దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. కాగా మహ్మద్ షరీఫ్ ఉల్ ఇస్లాం సెహజాద్ ఏడు నెలల క్రితమే మేఘాలయలోని డౌకీ నది దాటి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అతడు భారత్‌లో విజయ్‌దాసుగా పేరు మార్చుకుని నివసిస్తున్నట్లు వెల్లడించారు.

## బాలయ్యకు జోడీగా సంయుక్త.. అఖండ 2 నుంచి పోస్టర్ రివీల్



డాకు మహరాజ్‌సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలయ్య.. ప్రస్తుతం ఆఖండ 2నటిస్తున్న విషయం తెలిసిందే. తనకు అచ్చొచ్చిన దర్శకుడు.. సింహ, లెజెండ్, అఖండ లాంటి బ్లాక్ బస్టర్‌లను అందించిన బోయపాటి శ్రీను మళ్లీ చేతులు కలిపాడు బాలయ్య. ఈ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'అఖండ 2 %-% తాండవం' బ్లాక్ బస్టర్ చిత్రం అఖండ సినిమాకు సీక్వెల్‌గా ఈ మూవీ తెరకెక్కనుంది. ఇప్పటికే మహకుంభమేళతో పాటు ఏపీ పరిసరాల్లో షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి హీరోయిన్‌ని పరిచయం చేసింది చిత్రబృందం. ఈ మూవీలో మలయాళ భామ సంయుక్త నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సంయుక్త పోస్టర్‌ని పంచుకుంది. ఇక ఈ సినిమాను 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అఖండ తరువాత ఈ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ చిత్రం పొలిటికల్ టచ్‌తో తెలుస్తుంది.

# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న మనోజ్ బాజ్‌పాయ్ 'ది ఫ్యామిలీ మ్యాన్-3'

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ %-% డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు.
సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు




పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.

## ఏంటీ ఏఆర్ రెహమాన్ కాదా..? రాంచరణ్ ఆర్‌సీ16 టీం దేవీ శ్రీ ప్రసాద్‌ను రీప్లేస్ చేసిందా..?



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్‌ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో నటిస్తున్న చిత్రం ఆర్‌సీ16 స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మూడో షెడ్యూల్ మొదలు కానుంది. జులైకల్లా షూటింగ్ పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని ఇప్పటికే వార్తలు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరో క్రేజీ గాసిప్ కొన్ని రోజులుగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కానీ ఏఆర్ రెహమాన్‌కు బదులు రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్‌ను రీప్లేస్ చేశారని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలపై బుచ్చి బాబు టీం పుకార్లుగా కొట్టిపారేసిందని ఫిలింనగర్ మరో వార్త తెరపైకి వచ్చింది. ఇక ఏడేండ్ల తర్వాత ఏఆర్ రెహమాన్ తెలుగు ఇండస్ట్రీకి కమ్‌బ్యాక్ ఇస్తుండటంతో అంచనాలు కూడా భారీగానే నెలకొన్నాయి. ఆర్‌సీ16లో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇంతకీ జగ్గూభాయ్ ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రప్పా రప్పా.. 50 రోజులు పూర్తి చేసుకున్న 'పుష్ప 2 ది రూల్'.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రం పుష్ప 2 ది రూల్ నేటికి 50 రోజులు పూర్తి చేసుకుంది. పుష్ప పార్ట్ 1 సినిమాకి సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహించాడు. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదల రోజు నుంచే అటు రికార్డులతో పాటు పలు వివాదాల్లో ఇరుక్కుంది. ఈ మూవీ బెనిఫిట్ షో రోజు సంధ్య థియేటర్ వద్ద మహిళ మృతి చెందడంతో ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ కూడా అయ్యాడు. అయితే ఇన్ని వివాదాల మధ్య ఈ చిత్రం తాజాగా 50 రోజులు కంప్లీట్ చేసుకుంది. ఈ క్రమంలోనే పలు రికార్డులను సైతం నమోదు చేసింది. ఇక పుష్ప నమోదు చేసిన రికార్డులు చూసుకుంటే.. కేవలం 32 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.1831 కోట్లు వసూలు చేసింది. ఇందులో రూ.900 కోట్లు కేవలం హిందీ బెల్ట్ నుంచి రావడమే విశేషం. ఇవే కాకుండా.. ఫస్ట్ రోజే.. రూ.294 కోట్లు వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్రబృందం ప్రత్యేక వీడియోను పంచుకుంది. ఓటీటీ అనౌన్స్‌మెంట్ కోసం ఎదురుచూపులుఇదిలావుంటే ఈ సినిమా ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఓటీటీ ప్రేక్షకులు తెగ ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ఓటీటీకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం.

## రాఘవా లారెన్స్ కాంచన-4లో ఇద్దరు భామలు ఫైనల్.. క్లిక్ అయితే రికార్డులే..!



హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుంది.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీశ్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా.

## క్లాస్‌కు దుమ్మా కొట్టి ఆడిటోరియంలో డ్యాన్స్ చేసేదాన్ని.. స్కూల్ వార్షికోత్సవంలో సాయిపల్లవి



తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు దుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్‌నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడ దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, పొందుతాను.

# ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో ఉన్నా.. అందుకే ఆ పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నా

## : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి



దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861